# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 28-2-2023 RNI No.52865/93-Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 157 పేజీలు:6 వెల: రూ.1/-

## మాజీ ఎంపీ, డి. శ్రీనివాస్(డీఎస్)కు తీవ్ర అస్వస్థత

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : మాజీ ఎంపీ, సీనియర్ నాయకులు డి. శ్రీనివాస్(డీఎస్) సోమవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ఉంటున్న డీఎస్ తీవ్ర అస్వస్థతకు గురవడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని సిటీ న్యూరో ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. డీఎస్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డి. శ్రీనివాస్ గత కొంతకాలం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ లిక్కర్ కేసులో ఆప్ కీలక నేత సిసోడియా అరెస్ట్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ డిప్యూటీ సీఎం, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేసింది. సిసోడియాను దాదాపు 8 గంటలపాటు విచారించిన సీబీఐ రాత్రి 7:30 గంటల సమయంలో అరెస్ట్ చేసింది. కాగా అరెస్ట్ సమాచారాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సీబీఐ అధికారులు అందించారు. ఇక సిసోడియా అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులకు తావివ్వకుండా ఇటు సిసోడియా నివాసంతోపాటు సీబీఐ ప్రధాన కార్యాలయం పరిసరాల్లో పోలీసులు 144 సెక్షన్ విధించారు.లిక్కర్ పాలసీ తయారీలో సిసోడియా కీలకపాత్ర పోషించారనే ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు అప్పగించారనే అభియోగాలు ఉన్నాయి. బ్యూరోక్రాట్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సిసోడియాను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటివరకు 12 మంది అరెస్టయ్యారు. ఇప్పటికే రాజేష్‌జోషి, విజయ్‌నాయర్, అమిత్ అరోరా, గౌతమ్, సమీర్‌మహేంద్రు, మాగుంట రాఘవ, శరత్‌చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లి, బినొయ్‌బాబు, బుచ్చిబాబు అరెస్టయ్యిన విషయం తెలిసిందే.

## టీఎస్ ఈసెట్ -2023 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 27:ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఈసెట్ -2023(టా ఇఅఖ )షెడ్యూల్ విడుదలైంది. మార్చి 1వ తేదీన టీఎస్ ఈసెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈసెట్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ డి రవీందర్, ఈసెట్ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్ కలిసి విడుదల చేశారు.

మార్చి 2వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 500 ఆలస్యం రుసుంతో మే 8వ తేదీ వరకు, రూ. 2,500తో మే 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను మే 8 నుంచి మే 12వ తేదీ వరకు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మే 15 నుంచి అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. మే 20న ఈసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. తదితర వివరాల కోసం https://tsecet.nic.in/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.

## కాకుమాను లూర్దు జ్యోతికి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్




హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,ఛైర్‌పర్సన్ కాకుమాను లూర్దు జ్యోతికి జి.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ స్వామి వివేకానంద లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్=2023.తో ఘనంగా సత్కరించింది.రవీంద్రా భారతిలో జరిగిన కార్యక్రమం లో టిఎస్ఐడిసి చేర్మెన్ సముద్రాల వేణుగోపాలాచారి చేతుల మీదుగా కాకుమాను లూర్దు జ్యోతి అవార్డ్ ను అందుకున్నారు. లూర్దు జ్యోతి టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వార అనేక సేవ కార్యక్రమాలను నిర హిస్తూ తనకంటూ గుర్తింపు పొందారు.జ్యోతి చేస్తున్న సమాజ సేవాకార్యక్రమాలను గుర్తించి జి.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆమెను లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ తో సన్మానించారు.ఈ సందర్భంగా లూర్దు జ్యోతి మాట్లాడుతూ తన సంస్థ ఆద్వర్యం లో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించానని, తానెప్పుడు గొప్పలు చెప్పుకోలేదన్నారు. తన కార్యక్రమాలను గుర్తించి తనకు ఈ అవార్డ్ అన్దజేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో . దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.



కం॥ వర్షములో - దినమును - నవ
వర్షముగా మలచుకొనెడి వనితా మణియా
"వర్షా ఉస్గావ్ కర్"- సం
ఘర్షణతో మంచి నటిగ ఖ్యాతిని గాంచెన్!!

(ఫిబ్రవరి 28 వర్షా ఉస్గావ్‌కర్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ముమ్మాటికి మాది కుటుంబ పాలనే.. జనహితమే మా అభిమతం : మంత్రి కేటీఆర్



వరంగల్, ఫిబ్రవరి 27:ముమ్మాటికి మాది కుటుంబ పాలనే అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(ఖఖీ) తేల్చిచెప్పారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు విపక్షాలకు కారణం దొరకట్లేదు. ఏ తప్పు దొరక్క కుటుంబ పాలన అని కేసీఆర్‌ను విమర్శిస్తున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి చెబుతున్నా.. మాది కుటుంబ పాలనే అని బరాబర్ చెబుతున్నా అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ. 125 కోట్లతో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు.

4 కోట్ల మంది తెలంగాణ ప్రజలంతా మా కుటుంబ సభ్యులే అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబంలో కేసీఆర్ భాగస్వామినే. రైతులందరికీ పెద్దన్నలాగా కేసీఆర్ అండగా ఉన్నాడు. ఆసరా పెన్షన్లతో వృద్ధులను కడుపులో పెట్టుకున్నాడు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ మేనమామ అయిండు. కేసీఆర్ కిట్ పథకం అమలుతో సర్కార్ దవాఖానాలో ప్రసవాల కోసం క్యూ కడుతున్నారు. గురుకులాల్లో 6 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా ఆ విద్యార్థులను తయారు చేస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

### జనహితమే మా అభిమతం..

కులం పంచాయతీ లేదు. మతం పిచ్చి లేదు. జనహితమే మా అభిమతం అని కేటీఆర్ స్పష్టం చేశారు. అభివృద్ధే మా కులం, సంక్షేమమే మా మతం అని తేల్చిచెప్పారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు బాగుపడుతున్నాయి. పట్టణాలు బాగు పడుతున్నాయి. దేశంలో అత్యుత్తమ గ్రామాలు, మున్సిపాలిటీలు ఎక్కడ ఉన్నాయంటే తెలంగాణలో ఉన్నాయని కేంద్రమే చెబుతోంది. కేంద్రం మాటలు చెప్పడం తప్పా ఒక్క పైసా పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీకి 10 ఛాన్స్‌లు ఇచ్చారు..

కొంత మంది రాజకీయ నిరుద్యోగులు పనికిమాలిన పాయదత్రాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క చాన్స్ ఇవ్వండి అని పార్టీ పీసీసీ అధ్యక్షుడు అడుక్కుంటున్నాడు. మీ దిక్కుమాలిన పార్టీకి 10 ఛాన్సులు ఇచ్చారు. మీ హయాంలో కరెంట్, నీళ్ల లేక తెలంగాణ రైతన్న ఆత్మహత్యల పాలైండు. మీ మాటలకు పడిపోయేవారు ఎవరూ లేరు. తెలంగాణలో అమాయకులు ఎవరూ లేరు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఆ ఆలోచన ఎందుకు రాలేదు..?

50 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఏం చేశారు అని కేటీఆర్ నిలదీశారు. 24 గంటల కరెంట్ రైతులకు ఇవ్వాలన్న సోయి మీకు వచ్చిందా? ఒక్కో ఎకరానికి రూ. 5 వేల చొప్పున రైతుబంధు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదు? రైతులకు బీమా కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదు? కరెంట్, సాగు, తాగు నీరు ఇవ్వరు.. ఇప్పుడేమో ఎగతాళిగా మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

### పంజాబ్, హర్యానాతో తెలంగాణ రైతులు పోటీ..

ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పంజాబ్, హర్యానాతో తెలంగాణ రైతుల పోటీ పడుతున్నారు. చెరువులను బాగు చేసి, సాగునీరు అందించి, ఉచిత కరెంట్ ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యమైందన్నారు. గతంలో తాగునీరు ఇవ్వకుండా మహిళలను ఇబ్బంది పెట్టారు. కానీ కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందించి, నీటి గొడవలకు స్వస్తి పలికారు అని కేటీఆర్ తెలిపారు.

## పంట దిగుబడిని దిగ్విజయంగా సేకరిస్తున్నాం : మంత్రి గంగుల



హైదరాబాద్, ఫిబ్రవరి 27:ఆకాంక్షల మేరకు రైతులు, పేదలకు పౌర సరఫరాలశాఖ సేవలు అందిస్తుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీఎంలు, ఉద్యోగులతో మంత్రి హైదరాబాద్‌లోని కార్పొరేషన్ భవన్‌లో భేటీ అయ్యారు . ఉద్యోగుల డైరిని ఆవిష్కరించి, వారికి హెల్త్ కార్డులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎంఆర్ (అఓఖీ) డెలివరీ త్వరగా పూర్తి చేయడంతో పాటు రాబోయే కొత్త పంట వచ్చే సమయానికి రైస్ మిల్లులు, గోదాంలను ఖాళీ చేయాలని ఆదేశించారు. డిపార్ట్‌మెంట్‌లో ప్రతి ఉద్యోగి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. రైతులకు సేవలందించాలన్నారు.

తెలంగాణ ధాన్యం సేకరణలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్న గంగుల.. గతంలో 25లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 1.41 కోట్ల మెట్రిక్ టన్నులకు సేకరణను పెంచామన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయాల్లోనూ బయటకు రావడానికే భయంపడుతుంటే.. పౌరసరఫరాల సంస్థ ఉద్యోగులు రికార్డు స్థాయిలో యాసంగి ధాన్యం 92లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల ముంగిటకే వెళ్లి సేకరించారన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా రైతు సంక్షేమంతో కూడుకొని ఉంటుందని, అదే దృష్టితో పౌరసరఫరాల సంస్థ ఉద్యోగులు రైతుల కోసం, పేదల కోసం పనిచేయాలన్నారు.

ఇటు రైతుల పంటను సేకరిస్తూ దాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి పేదలకు రేషన్ ద్వారా పంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న సివిల్ సప్లైస్ ఉద్యోగులు మధ్యతరగతి వాడుకునే వినియోగ వస్తువుల బ్లాక్ మార్కెట్‌కి అరికట్టి, ధరల స్థిరీకరణలో ఘనమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఉద్యోగులు కోరుతున్న రీతిలో వారికి ఆరోగ్య భద్రతను కల్పించేందుకు 3లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ని గత సంవత్సరం డిసెంబర్ నుంచి ప్రారంభించామన్న మంత్రి.. డిజటల్ కార్డులను ఉద్యోగులకు అందించారు.

కార్పోరేషన్లోని 244 మంది ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ బీమా సంస్థ న్యూ ఇండియా అస్యూరెన్స్ ద్వారా క్యాష్ లెస్ వైద్య సేవల్ని ప్రారంభించామన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాబోయే యాసంగి ధాన్యం సేకరణకు కార్యాచరణ చేపడుతున్నామని, ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతులకు అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఎలాంటి అంశాన్ని ఉపేక్షించమని, ప్రభుత్వం దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణకు ఏర్పాట్లు : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 27: తునికాకు సేకరణకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. తునికాకు సేకరణ కూలీలకు బోనస్ చెల్లింపు ప్రక్రియను మంత్రి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభించారు. సిర్పూర్ నియోజవర్గంలోని కర్జెల్లి రేంజ్‌లోని చింతల మానేపల్లిలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తునికాకు సేకరించే కూలీలకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తునికాకు సేకరణ చార్జీలతో పాటు రెవెన్యూ నెట్ షేర్ (బోనస్)ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.

ఏజెన్సీ గ్రామాలకు ఇది ఉపాధి వనరని, రాష్ట్రవ్యాప్తంగా 2016 నుంచి 2021 వరకు రూ.200 కోట్లను బోనస్ చెల్లించినట్లు తెలిపారు. బీడీ ఆకుల సేకరణ రేట్ పెంచుతూ జీవోను జారీ చేసినట్లు చెప్పారు. కట్టకు రూ.2.05 నుంచి రూ.3కు పెంచామన్నారు. ఈ సీజన్ నుంచి రేట్లు వర్తింపజేస్తున్నామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రూ. 277.88 కోట్లను బోనస్ చెల్లింపు ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు. లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే బోనస్ డబ్బులు జమ చేస్తామని చెప్పారు. ఈ సీజన్‌లో 2.27 లక్షల స్టాండర్డ్ బ్యాగుల




తునికాకును సేకరించి, విక్రయించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు.మే నెల చివరి వరకు పూర్తి చేసేలా కసరత్తు చేశామని, సీజన్ లో దాదాపుగా 75వేల మంది తునికాకు సేకరణలో పాల్గొంటారన్నారు. 2023లో తునికాకు సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల్లో 225 యూనిట్లలో తునికాకును అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అటవీ శాఖ విక్రయిస్తుందన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో తునికాకు కూలీలకు రూ.31.58 కోట్ల బోనస్‌ను చెల్లించే ప్రక్రియను ఇవాళ ఇక్కడి నుంచే ప్రారంభిస్తామన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 63,573 మంది లబ్ధిదారులకు రూ.31.58కోట్లు చెల్లిస్తుండగా.. సిర్పూర్ నియోజకవర్గంలోనే 48,418 మంది లబ్ధిదారులకు రూ.26.98 కోట్లు చెల్లిస్తున్నామన్నారు.

## మోదీ - అదానీ అనుబంధం.. ప్రజల దృష్టి మరల్చేందుకే సిసోడియా అరెస్ట్ : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 27:: ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. మోదీ ? అదానీ అనుబంధం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే మనీష్ సిసోడియాను అరెస్టు చేశారు తప్ప మరొకటి కాదు అని కేసీఆర్ పేర్కొన్నారు.

ఢిల్లీ ఉప ముఖ్యమంత్రిమనీష్ సిసోడియాను ఢిల్లీ కోర్టు సీబీఐ (అఃఎ) కస్టడీకి ఇచ్చింది. ఆయన మార్చి 4 వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు (ఆవశ్రీప్తతి వలీఇతిబవ జూనీశ్రీతిఇఎ ఇజీబవ)లో సిసోడియాను విచారించిన సీబీఐ.. ఎనిమిది గంటల తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఉప ముఖ్యమంత్రిని సీబీఐ హాజరుపరిచింది. ఆ తర్వాత సిసోడియాను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఎందుకు సిసోడియా రిమాండ్ అడుగుతున్నారని న్యాయమూర్తి ప్రశ్నించారు. సిసోడియాను ఇంకా విచారించి, వివరాలు రాబాట్టాల్సి ఉందని తెలిపారు.

సిసోడియా అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడేనన్న కేరళ సీఎం

ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టుపై కేరళ (ఐవతీజీశ్రీజీ) ముఖ్యమంత్రి పినరయి విజయన్ (అఓ ఖతినిజీతీజీఎతి ఎతీజీఎజీని) స్పందించారు. బీజేపీ అవలంభిస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలను భయపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలన ఉపయోగించుకుంటున్నారన్న దానికి ఇదో ఉదాహరణ అనీ, దీన్ని ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. ఇది కఠోరమైన అధికార దుర్వినియోగం, ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. ఇలాంటి అణచివేత మన దేశం పునాదిని దెబ్బతీస్తుంది, దీన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

## ఇంటి స్థలాల పట్టాల జారీని వేగవంతం చేయాలని సబ్ కమిటీ ఆదేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 27: ఇళ్ల స్థలాలపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ (అజీఎతినివబి రాబీఎఇనీఎఎతిబిబివవ) పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఓతినితిబబివతీ ఖఖీ) అధ్యక్షతన సోమవారం బీఆర్‌కేఆర్ భవన్ (ఃఖీఐ ఃప్తజీలజీని)లో సమావేశమైంది. రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయింపు, జీవో 58, 59, సాదాబైనామా, నోటరీ పత్రాలు, ఎండోమెంట్, వక్ఫ్ భూములు తదితరాల అమలుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు.

మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సీహెచ్ మల్లారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, ఇతర అధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దాంతో కోటి కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. 2014 సంవత్సరంలో 1.25 లక్షల మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశామన్నారు.

జీవో 58 కింద 20,685 ఇళ్లకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఇంటి స్థలాల పట్టాల జారీని వేగవంతం చేయాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కేటీఆర్ అధికారులకు సూచించారు. నోటరీ చేసిన పత్రాలపై ప్రస్తావిస్తూ పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న కేసుల ప్రక్రియను, సమయానుకూల కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయాలని క్యాబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. పేదలకు అనుకూలమైన విధానాన్ని తీసుకోవాలని, అర్హత ఉన్న అన్ని కేసులను త్వరగా పూర్తి చేయాలని కమిటీ అధికారులకు సూచించింది.

## మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం వర్ధిల్లాలి

**- అన్నీ రకాల రాజ్యహింసలకూ వ్యతిరేకంగా పోరాడుదాం**

**-విప్లవ మహిళా సంఘం అధ్యక్షురాలు సంపంగి పద్మ క్క**

వరంగల్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహిళా అభివృద్ధిని దెబ్బ తీస్తూ, స్త్రీ పురుష సమానత్వం పెంచి పోషించే బిజెపి బ్రహ్మనియ, పిత్రు స్వామికి పాలనకు వేతిరేకంగ పోరాడాలని విప్లవ మహిళా సంఘం అధ్యక్షురాలు సంపంగి పద్మ క్కపిలుపునిచ్చారు. 2023, మార్చి 1 నుండి 8 వరకు ర్యాలీలు,ప్రదర్శనలు,సదస్సులు, సమావేశాలు నిర్వహించలన్నారు అంతర్జాతీయంగా మహిళా దినం మార్చి8 ప్రకటిచి 113 సంవత్సరాలు అయింది,ఆనాటి పెట్టుబడి దారీ వ్యవస్థలో కార్మికులు రోజుకు 14 నుండి 18 గంటల వెట్టిచాకిరి తో మగ్గిపోయే వారు,కార్మికుల శ్ర మదోపి డి తోనే లాభాలు గడించే కంపెనీలలో అమా న వియమైన అణిచివేత,వివక్ష త ను ఎదుర్కొన్న మహిళా కార్మికులు నెత్తురు దారబోసి వారి హక్కుల కోసం తెగించి పోరాడారు,తమపై సాగుతున్న శ్రమ దోపిడీకి వ్యేతిరేకంగ వేతన పెంపు కోసం,మీటింగ్ పెట్టుకునే హక్కు ల కోసం యూనియన్ల లో తమకి కూడా భాగస్వామ్యం కల్పించాలని నినాదీ స్తు సంగటితమయ్యారు 1908 లో తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం,ఓటు వేసే హక్కు కోసం న్యూ యార్క్ సిటీ లో వేలాది మంది మహిళలు ప్రదర్శన చేశారు, సమ్మెకు సైరా న్ ఉది,యాజమాన్యనీ పై పోరాడి నారు ,తుపాకీ కాల్పులు లో ప్రాణాలు కోల్పోయారు,అసమాన త్యాగాలు చేసి 8 గంటల పని దినా ని ,వేటనా పెంపుదలకు ,మరికొన్ని హక్కులను సాదీ నీచు కున్నరు ఇప్పుడు మార్చి8 ' స్ఫూర్తిదాయక చరిత్రభారతదేశంలోని మహిళలకు చాలా స్ఫూర్తిదయమైనది,దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభ నీ ఏర్పడే పరిస్తితి,మనువాద పాలనా , ఈ నేపథ్యంలో,పోరాడి సాధించుకున్న విజయాలకు, కర్తవ్యాలను,కార్యచరణకు ఒక దీక్షా దిననీగామార్చి 8 ని జర్పాలనివిప్లవ మహిళా సంఘం పిలుపు నిస్తుంది,కేంద్రంలో ని బిజెపి,అర్ ఎస్ ఎస్ ప్రభుత్వం మతోన్మాదం రెచ్చగొడుతూ,ప్రజల మధ్య వైషమ్యాలు , నెలకొల్పుతూ ,స్త్రీల హక్కులు మరింతగా దిగజారే పరిస్తితి ఏర్పడింది,రాజ్యాధికారం ఉపయోగించుకొని అర్,ఎస్,ఎస్ యేజెండ ను,మోడీ కాషాయ సర్కార్ వేగవంతం చేస్తుంది సర్కార్ అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలు, మనువాద తిరోగమన విధానాల వలన ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను కోల్పోతున్న స్థితి ఏర్పడింది.మహిళలపై రుద్దుతున్న పితృస్వామిక అణిచివేత విధానాలను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపుఇవ్వడమైనదిసామ్రాజ్యవాద దోపిడీ వారి యేజెంట్లు కెనీద్ర ,రాష్ట్ర,దళారీ,బూర్జువా,దోపిడీ,ప్రభుత్వాలకు వ్యేతిరేకంగా జరిగే ఉద్యమాలు, కార్మికులు ,రైతులు,విద్యార్థులు, యూ వత ఉద్యమాలతో ఐక్య పోరాటాలు నిర్మించాలని,విప్లవ మహిళా సంఘం పిలుపు నివ్వడమైందిఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ఎల్) కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రామన్న కార్మిక సంఘం అధ్యక్షుడు అశోక్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

# భూమిని కుగ్రామంగా మార్చిన ఆధునిక వైజ్ఞానికశాస్త్రం

మానవాళి పరిణామక్రమంలో భాగంగా నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ నానో యుగం వరకు మనిషి చూడని వింతలు లేవు, అనుభవించిన విడ్డూరాలు లేవు. ఒకనాటి ల్యాండ్ లైన్ ఫోన్ అంతరించి, నేడు స్మార్ట్‌ఫోన్ శరీరంలో శాశ్వత అంగమై కూర్చుంది. డిజిటల్ కమ్యునికేషన్ విప్లవంతో విశ్వమే అరచేతిలో తిష్ట వేసింది. అతి సామాన్య మానవాళి దినచర్య నుంచి వైజ్ఞానిక సాంకేతిక శాస్త్రాలను వేరు చేయడం అసాధ్యం అయ్యింది. ఒక వ్యక్తి తన జీవితకాలంలో ఊహించడానికి కూడా వీలు కాని జీవనశైలి మార్పులను అబ్బురపడుతూ అనుభవపూర్వకంగా ఆస్వాదిస్తున్నాడు. విశ్వ అత్యుత్తమ ఆవిష్కరణ సైన్స్ మాత్రమే అని భావించి, దాని ప్రమేయం లేకుండా ప్రపంచ అభివృద్ధికి అడుగులు పడవని నమ్ముతున్నాం. ఈ అద్భుత సకారాత్మక మార్పులకు కారణం వైజ్ఞానికశాస్త్ర, సాంకేతికశాస్త్ర పరిశోధనా ఫలాలే అని విశ్వసిస్తున్నాం. వైజ్ఞానికశాస్త్ర ఆవిష్కరణలకు అంతం లేదు. నిన్నటి ఆవిష్కరణ నేడు పాతబడిపోతున్నది. నిత్యం ప్రయోగశాలల్లో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ పరిశోధనా ఫలితాలు సైన్స్ సిద్ధాంతాలు, సూత్రాలు, పరికల్పనలు, ఆవిష్కరణలు టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానికశాస్త్రం లోంచి సాంకేతికశాస్త్రం పుట్టింది, సాంకేతికశాస్త్రంలోంచి మానవ జీవన సరళత సుసాధ్యమైయ్యింది. ఇలా శతాబ్దాలుగా జరుగుతున్న శాస్త్రసాంకేతిక అభివృద్ధి ఫలాలను నేటి ఇంటర్నేట్ స్మార్ట్ యుగం మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తున్నది.

(28 ఫిబ్రవరిన 'జాతీయ వైజ్ఞానికశాస్త్ర దినోత్సవం' సందర్భంగా)

### ఎందరో మహానుభావులు-అందరికీ వందనాలు:

సైన్స్ అభివృద్ధిలో పాలుపంచుకున్న మహామహులు ఎందరో ఉన్నారు, వారందరికీ వందనాలు. ఈ సర్వోత్తమ శాస్త్రవేత్తల శ్రేణిలో ముందున్న వారిలో ఒకరు మన సర్ సి.వి. రామన్ (చంద్రశేఖర వెంకట రామన్) అని మనకు విధితమే. 28 ఫిబ్రవరి 1928న విశ్వవిఖ్యాత భౌతికశాస్త్ర శాస్త్రవేత్త, సర్ సి.వి. రామన్ పరిశోధనల ఫలితంగా 'రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)'ను కనుగొన్న రోజుగా 28 ఫిబ్రవరి 1987కి భారతీయ సైన్స్ చరిత్రలో చోటు దక్కించుకున్నది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా దేశవ్యాప్తంగా 28 ఫిబ్రవరిన 'జాతీయ వైజ్ఞానికశాస్త్ర దినోత్సవం (నేషనల్ సైన్స్ డే)' ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. రామన్ ఎఫెక్ట్ విశిష్టతను గుర్తించిన అంతర్జాతీయ వైజ్ఞానికశాస్త్ర సమాజం 1930లో భౌతికశాస్త్ర విభాగంలో సర్ సి. వి. రామన్‌కు నోబెల్ బహుమతిని ప్రకటించడం జరిగింది. 'జాతీయ వైజ్ఞానిక దినం-2023' నినాదంగా 'మానవాళి సంక్షేమానికి వైజ్ఞానికశాస్త్ర ప్రపంచం (గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్‌బీయింగ్' అనబడే నినాద సారాంశం తీసుకోబడింది.

### వైజ్ఞానికశాస్త్ర ప్రగతి ఫలాలు:

జాతీయ వైజ్ఞానికశాస్త్ర దినోత్సవంలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీల పట్ల సదవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యాలయాలు, పరిశోధనాశాలలు, పౌరసమాజ వేదికల్లో సైన్స్ ఆధారిత ఉపన్యాసాలు, చర్చలు, సైన్స్ ప్రదర్శనలు, వ్యాస రచనలు, క్విజ్, ప్లనెటోరియం – జంతు ప్రదర్శనశాలల సందర్శనలు, వక్తృత్వ పోటీలు, ప్రయోగశాలల దర్శనాలు లాంటివి నిర్వహించుట ద్వారా నేటి యువత, రేపటి శాస్త్రవేత్తలకు ప్రేరణ దొరుకుతోంది. సైన్స్ పరిశోధనలతో మానవాళి జీవనశైలి సరళీకరించబడుతున్నది. శాస్త్రసాంకేతిక ప్రగతి వల్ల 'భూమి కుగ్రామమై అరచేతిలో స్మార్ట్ వైకుంఠం (గ్లోబల్ విలేజ్)' వెలసింది. భౌతిక దూరాలు సమసిపోయాయి. దేశాల సరిహద్దులు రేఖలుగానే మిగిలి పోయాయి. సైన్స్ పట్ల అవగాహన, దాని అనువర్తనాలను మానవాళి జీవన ప్రమాణాలు పెంచడానికి, దాని ప్రాధాన్యతలను విద్యార్థి లోకానికి వివరించే వేదికలుగా నేషనల్ సైన్స్ డే ఉపయోగపడాలి. మానవాళి సంక్షేమానికి సైన్స్ వినియోగం, విద్యార్థుల ఏకాగ్రతను వైజ్ఞానికశాస్త్రం వైపు ఆకర్షిస్తూ తమ కెరీర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీని తీసుకోవాలని సందేశాలు ఇవ్వాలి. సైన్స్ ఆవిష్కరణలకు ఇరువైపుల పదను ఉంటుంది. సైన్స్‌తో మానవ వికాసం మాత్రమే జరగాలి. ఒకవేళ సైన్స్ అనే ఆవిష్కరణల ఆయుధాలను వినాశనానికి వాడితే క్షణాల్లో ప్రపంచమే అంధకారంలోకి పడిపోయే మానవ ఉనికి ప్రమాదంలో పడుతుందని అందరం గమనించాలి.

### నోబెల్ బహుమతి విజేత సర్. సి. వి. రామన్:

భారత్‌కు ప్రథమ సైన్స్ నోబెల్ బహుమతిని తెచ్చిన చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశాఖపట్నంలో పాఠశాల విద్య, మద్రాస్ విశ్వవిద్యాలయంలో బియస్సీ, యంయస్‌సి పూర్తి చేసి బంగారు పతకాలు పొందారు. 1907 నుంచి 1933 వరకు కలకత్తాలోని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్'లో భౌతికశాస్త్ర పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న కాంతి ధర్మాలను, ముఖ్యంగా 'స్కాటరింగ్ ఆఫ్ లైట్'లో మరో శాస్త్రవేత్త కె.యస్. కృష్ణన్‌తో కలిసి చేసిన (పలు పారదర్శక పదార్థాల గుండా కాంతి ప్రయాణించినపుడు జరిగే కాంతి ధర్మాలలో మార్పులు) పరిశోధనల ఫలితంగా 'రామన్ ఎఫెక్ట్' అనబడే ప్రపంచ ప్రఖ్యాత ఫిజికల్ సైన్స్ దృగ్విషయం కనుగొనబడింది. తన శిష్యగణంలో జి.యన్. రామచంద్రన్, విక్రమ్ సారాభాయ్, శివరామకృష్ణన్, పంచరత్నమ్, శ్రీనివాస్ కృష్ణన్, రామనాథన్ లాంటి ఎందరో ప్రముఖ శాస్త్రవేత్తలు ఉన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం 'రామన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్' ఏర్పాటు చేసి, పరిశోధనలు కొనసాగించిన 'సర్' గౌరవ బిరుదాంకితులు సి.వి.రామన్ 21 నవంబర్ 1970న తుది శ్వాస విడిచారు. భారత ప్రభుత్వ అత్యున్నత "భారతరత్న" పురస్కార గ్రహీత అయిన సర్ సి.వి.రామన్ ప్రతిభను మెచ్చి ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, నైట్ బాచిలర్, హ్యూజెస్ మెడల్, లెనిన్ పీస్ ప్రైజ్ లాంటి ప్రత్యేక అంతర్జాతీయ గుర్తింపులు తనను వరించాయి. మన వాడైన సర్ సి.వి.రామన్ జీవితం నేటి యువతకు ప్రేరణ కావాలని, వారు సూచించిన వైజ్ఞానికశాస్త్ర దిశగా యువ మేధలు కదలాలని ఆశిద్దాం, మరిన్ని వైజ్ఞానిక ఆవిష్కరణలకు కారణమవుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# దొడ్డి కొమురయ్య తెలంగాణా ఉద్యమానికి స్ఫూర్తి- మంత్రి హరీశ్‌రావు



సంగారెడ్డి ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఉద్యమానికి కొమురయ్యని స్ఫూర్తిగా తీసుకున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి కురుమ సంఘం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుమ భవన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఉగాది, శ్రీ రామనవమి తర్వాత రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని, యూనిట్ కాస్ట్ కూడా పెంచామన్నారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టారన్నారు. పక్క రాష్ట్రాల్లో మోటార్లకు మీటర్లు పెట్టి కేంద్రం నుంచి డబ్బులు తెచ్చుకున్నారని, కేసీఆర్ మాత్రం మీటర్లు పెట్టేది లేదని స్పష్టం చేశారు. బాల్యవివాహాలను ఆపింది సీఎం కేసీఆర్ అని, కల్యాణలక్ష్మి 18 సంవత్సరాలు అర్హత పెడితే బాల్య వివాహాలు ఆగిపోయాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ శాఖ కావాలని అడిగామని, ఇప్పటివరకు ఎలాంటి అతిగతి లేదన్నారు. వాళ్లకి ఎప్పుడూ అంబానీ, అదానీ కావాలని ఆరోపించారు. హైదరాబాద్‌లో కురుమ జాతి ఆత్మగౌరవ భవనం రెండు నెలల్లో పూర్తవుతుందన్నారు. కొమురవెల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కురుమలకు కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కేసీఆర్ ఏ పని చేసిన వాటికి దేవుళ్ల పేరే పెడుతారని, మల్లన్నసాగర్ నిర్మించినప్పుడు ఇది పూర్తవుతుందా? అని ప్రతిపక్షాలు హేళన చేశాయని గుర్తు చేశారు. కానీ, మూడున్నర సంవత్సరాల్లో పూర్తి చేసి కేసీఆర్ చూపించారన్నారు. ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంని టీడీపీ వాళ్లు వాడుకుని వదిలేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లిన కేసీఆర్ గురించి గొప్పగా చెబుతున్నారన్నారు.

# కేసీఆర్ దొర పాలనలో ప్రజలను బానిసలుగా చూస్తున్నారు

### -విమర్శలు గుప్పించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ వచ్చాక రాష్ట్రం ఓ దోపిడీ దొంగ, దుర్మార్గుడి చేతుల్లోకి వెళ్లిందంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు హైదరాబాద్‌ను ముత్యాల నగరం అని విదేశాలలో అనుకునే వారని, చిన్న రాష్ట్రం ఏర్పడితే రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని పోరాటం చేశామని, రాష్ట్రం ఏర్పడ్డాక నేడు పాలన మొత్తం కేసీఆర్ కుటుంబంలోకి వెళ్లిందని విజయశాంతి మండిపడ్డారు. నిజాం కాలంలో తెలంగాణ ప్రజలు బానిస బ్రతుకు బతికారని, ఇప్పుడు కేసీఆర్ దొర పాలనలో బానిసలుగా చూస్తున్నారన్నారు. హైదరాబాద్ నగరంలో రోడ్లపై ఎక్కడైనా గోతులు ఉంటే వాటి ఫోటోలు ప్రజలు ట్విట్టర్‌లో పోస్ట్ చేసి వెయ్యి రూపాయలు తీసుకోండి అని అనడం కేసీఆర్‌కు సిగ్గుశరం లేదా అని ఆమె ప్రశ్నించారు. కేసీఆర్‌ను విమర్శించడం తమ ఉద్దేశం కాదని, రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం గాడి తప్పుతుంది కాబట్టే ప్రతిపక్షమైన తాము విమర్శిస్తున్నామన్నారు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియకుండా కప్పిపుచ్చుతున్నారని, జీహెచ్ఎంసీని అప్పులపాలు చేశారని, కేసీఆర్ ప్రభుత్వంలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రత్యామ్నాయ పార్టీకి రానున్న ఎన్నికలలో పట్టం కట్టాలని, కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దించాలని, బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టాలని విజయశాంతి ప్రజలను కోరారు. కేసీఆర్ గురించి తనకు మొత్తం తెలుసు అని, లక్ష రూపాయలు లేని కేసీఆర్.. ఇప్పుడు లక్ష కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని??, సొంత లబ్ది కోసం కేసీఆర్ చేసిన అప్పు వల్లే, రేపు తెలంగాణ దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుందని విజయశాంతి విమర్శించారు. కూకట్‌పల్లి విలేజ్ రామాలయం కూడలిలో నిర్వహించిన ప్రజా గోస – బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగుకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి హాజరయ్యారు.

# పాఠశాల హాస్టల్, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పెరిగిన ధరల ప్రకారం రాష్టంలోని 8 లక్షల మంది ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ మరియు గురుకుల పాఠశాల మరియు కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని అలాగే 16 లక్షల కాలేజీ విధ్యార్థుల స్కాలర్ షిప్ లు పెంచాలని పార్లమెంట్ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు/స్కాలర్ షిప్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులు నేడు ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా జరిపారు. విధ్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ "మెను" పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత మంత్రులు, కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. యర్ర సత్యనారాయణ, అంజి, నీల వెంకటేష్, వేముల రామ కృష్ణ, అనంతయ్య, రాజ్ కుమార్, తగుల్లా అనిల్, కట్ట హరీష్, రాందేవ్, నిఖిల్, అన్నపూర్ణ, చందన, ఉమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి రోజునే విగ్రహావిష్కరణ : కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); । హైదరాబాద్ నగర నడిబొడ్డున నిర్మిస్తున్న 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిర్మాణం పనులను తుది చేరాయని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ట్యాంక్‌బండ్ సమీపంలో 11.5 ఎకరాల్లో నిర్మితమవుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పనిశీలించారు. ఇప్పటికే అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులు 90శాతం పూర్తి చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. విగ్రహం చుట్టూ ఎలివేషన్, స్మృతివనం, సెంట్రల్ లైబ్రరీ, ఫౌంటెన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మార్చి చివరి నాటికి నిర్మాణం పనులు పూర్తి అవుతాయని చెప్పారు.గ్రహం అడుగు భాగంలో పార్లమెంట్ తరహా నిర్మాణం చేస్తున్నామని, విగ్రహం కింది భాగంలో అంబేద్కర్ ఫొటో గ్యాలరీతోపాటు ఆయన గొప్పతనం, జీవిత చరిత్రను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 125 అడుగుల ఎత్తు, 45.5 ఫీట్ల వెడెల్పుతో విగ్రహం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని మాటల్లో కాదు చేతల్లో తమ ప్రభుత్వం చూపుతుందని కొప్పుల పేర్కొన్నారు.

ఈ ప్రాంతం సుందరంగా తీర్చి దిద్దే విధంగా అంబేద్కర్ విగ్రహ పనులు సాగుతున్నాయని,ఏప్రిల్‌లో అంబేద్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు.

# రిటైర్మెంట్ ఉత్తదే...సోనియా అలా అనలేదు

### – తప్పుగా అన్వయిన్చుకున్నారు:కాంగ్రెస్

రాయపూర్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: 'భారత్ జోడో యాత్ర'తో తన ఇన్నింగ్స్ ముగిసిందంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు సంచలనం కావడంతో ఆ పార్టీ ఆదివారంనాడు స్పష్టత ఇచ్చింది. సోనియాగాంధీ రిటైర్ కావడం లేదని, పార్టీకి ఆమె ఆశీస్సులు, మార్గదర్శకత్వం కొనసాగుతాయని పార్టీ అధికారి ప్రతినిధి అల్కా లంబా తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాధాని రాయపూర్‌లో శనివారం నాడు జరిగిన ప్లీనరీ సమావేశంలో సోనియాగాంధీ ప్రసంగిస్తూ, భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో తన ఇన్సింగ్స్ ముసిందంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆమె క్రియాశీలక రాజకీయాల్లో నుంచి తప్పుకుంటున్నట్టు వార్తలు వెలువడ్డాయి. దీనిపై ప్లీనరీ వేదికగానే అల్కా లంబా ఆదివారంనాడు స్పష్టత ఇచ్చారు.

"సోనియాగాంధీతో రెండు నిమిషాలు మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టుగా మీ మాటలను కొందరు అన్వయించి చెబుతున్నారని మేడమ్ (సోనియా)ను అడిగా. పార్టీకి నా అశీస్సులు, మార్గదర్శకత్వం ఉంటాయని, రాజకీయాల నుంచి తప్పుకోనని మేడం చాలా స్పష్టంగా చెప్పారు. ఈ విషయం మీతో పంచుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అల్కా లంబా తెలిపారు. మీడియా కూడా ఈ విషయాన్ని గమనించాలని, సోనియగాంధీ ప్రసంగాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. ప్రత్యక్ష రాజకీయాల్లో సోనియాగాంధీ కొనసాగుతారని మరోసారి స్పష్టత ఇచ్చారు.సోనియాగాంధీ తన ప్రసంగంలో 2004,2009 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయాలు, డాక్టర్ మన్మోహన్ సింగ్ సమర్ధ నాయకత్వం తనకెంతో సంతృప్తి కలిగించాయని, రాహుల్ సారథ్యంలోని భారత్ జోడో యాత్ర ముగింపుతో నా ఇన్నింగ్స్ ముగియడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. సీనియర్లు, యువతను కలుపుకొని ముందుకు వెళ్లాలంటూ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు దిశానిర్దేశం చేశారు.

# పిఎంఈజిపి పథకం కింద 3083 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 300 కోట్ల రుణం మంజూరు చేయబడింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:రాజస్థాన్ లోని కరౌలి జిల్లాలోని హిండౌన్ సిటీలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ సమక్షంలో రాజస్థాన్‌లోని కరౌలి ధోల్పూర్ లోక్‌సభ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మనోజ్ రజోరియా ఈ రోజు తేనెటీగల పెంపకందారులకు 300 తేనెటీగల పెట్టెలను పంపిణీ చేశారు.అలాగే పిఎంఈజిపి పథకం కింద 3083 మంది లబ్ధిదారులకు రూ. 100.63 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీని కూడా అందజేశారు. పిఎంఈజిపి ప్రాజెక్టులకు మంజూరైన రూ. 296.19 కోట్లు దాదాపు 25,000 మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

ఈ సందర్భంగా కెవిఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రధాన ఫ్లాగ్‌షిప్ స్కీమ్ 'ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం' (పిఎంఈజిపి) అని తెలిపారు. పిఎంఈజిపి పథకం కింద ఇప్పటివరకు 8 లక్షలకు పైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, వీటి కింద రూ.21000 కోట్లకు పైగా 'మార్జిన్ మనీ సబ్సిడీ' పంపిణీ చేయడం ద్వారా దేశవ్యాప్తంగా 68 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఉద్యోగాన్ని కోరుకునే వ్యక్తిగా కాకుండా ఉద్యోగ ప్రదాతగా మారండి" అనే నినాదాన్ని ఆయన పునరుద్ఘాటించారు. కెవిఐసి దేశంలోని ప్రతి మూలలో అనేక ఉపాధి ఆధారిత పథకాలను అమలు చేస్తోందని, తద్వారా ఉపాధిని కోరుకునే యువకులు తమ యూనిట్లను ఏర్పాటు చేసుకోగలుగుతున్నారని చెప్పారు.

దేశంలో "తీపి-విప్లవం" కోసం ప్రధాన మంత్రి ఇచ్చిన స్పష్టమైన పిలుపు తర్వాత కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించి, తేనెటీగల పెంపకందారుల ఆదాయాన్ని మరియు రైతుల పంటల దిగుబడిని పెంచే లక్ష్యంతో కెవిఐసి ఈ ప్రయత్నాన్ని హనీ మిషన్‌గా చేపట్టిందని శ్రీ కుమార్ చెప్పారు. ఈ పథకం కింద 17,570 మంది తేనెటీగల పెంపకం దారులకు శిక్షణ ఇచ్చామని తేనెటీగల కాలనీలతో పాటు 1.75 లక్షల తేనెటీగల పెట్టెలను పంపిణీ చేశామని చెప్పారు.

కుమ్మర్ సశక్తికర్ణ్ యోజన కింద 'కుమ్మరి సాధికారత పథకం' ఆధ్వర్యంలో 24,410 మంది కుమ్మరులకు కెవిసి ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రాలను పంపిణీ చేసినట్లు ఛైర్మన్ తెలిపారు. అలాగే 1560 మంది అగరుబత్తీ కళాకారులకు అగరుబత్తీల తయారీకి సంబంధించిన యంత్రాలు వారి నైపుణ్యాభివృద్ధికి మరియు ఉత్పత్తి నాణ్యత మరియు ఆదాయాన్ని పెంచడానికి పంపిణీ చేయబడ్డాయి. 2014 నుండి ఖాదీ రంగ అప్‌గ్రేడేషన్ మరియు అభివృద్ధి గురించి ఆయన మాట్లాడుతూ..ప్రధానమంత్రి తీర్మానం ఈ రంగాన్ని పునరుద్ధరించిందని అన్నారు. ఆయన నిరంతర ప్రయత్నం మరియు అవిశ్రాంత కృషి కారణంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ కొత్త శిఖరాలను తాకుతోందన్నారు. ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ విక్రయాలు గత ఆర్థిక సంవత్సరంలో రూ. 1,15,000 కోట్లకు చేరుకున్నాయని ఆయన వివరించారు.

ఖాదీ రంగంలో పని చేస్తున్న కళాకారులకు ఎక్కువ వేతనాలు చెల్లించడం ద్వారా ఖాదీ కళాకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి అంకిత భావాన్ని నెరవేర్చేందుకు కెవిఐసి నిర్ణయం తీసుకుందని శ్రీ కుమార్ తెలిపారు. ఏకంగా దాదాపు 35% వేతనాలు పెంచాలని ఇటీవల నిర్ణయించారని..ఇది చారిత్రాత్మక అడుగని చెప్పారు. 2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కెవిఐసి ద్వారా చేతివృత్తుల వారి వేతనాలను దాదాపు 150% పెంచారన్నారు.

# త్వరలో పెరగబోతున్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతభత్యాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగుల ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను సవరించబోతోంది. దీంతో వారికి త్వరలోనే జీతభత్యాలు పెరగబోతున్నాయి. కనిష్ట జీతం రూ.18,000 నుంచి రూ.26,000 వరకు పెరుగుతుందని అంచనా. మార్చి 8న హోలీ పండుగ తర్వాత ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, డీఏ (కరువు భత్యం)లను పెంచబోతోందని ఇటీవల మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కామన్ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57 శాతంగా ఉంది. దీనిని 3.68 శాతానికి పెంచాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే జరిగితే కనీస వేతనం రూ.18,000 నుంచి రూ.26,000కు పెరుగుతుంది.ఏడో వేతన సవరణ సంఘం క్రింద ఉన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కూడా 2023 మార్చిలో డీఏ పెరిగే అవకాశం ఉందని మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. ప్రభుత్వం పింఛనుదారులకు కూడా డియర్నెస్ రిలీఫ్‌ను పెంచే అవకాశం కనిపిస్తోంది. ఇవి కాకుండా, ఉద్యోగులు 18 నెలల డీఏ బాకీలను కూడా పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.డీఏ, డీఆర్‌లను సంవత్సరానికి రెండుసార్లు అంటే, జనవరి 1న, జూలై 1న సవరిస్తారు. 2022 సెప్టెంబరులో వీటిని పెంచడం వల్ల 48 లక్షల మంది ప్రభుత్వోద్యోగులు, 68 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందారు.

# వైద్య విద్యార్థుల మృతిపై చంద్రబాబు నాయిడు దిగ్బ్రాంతి

చిత్తూరు ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : కుప్పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థుల మృతిపై టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయిడుదిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. కుప్పం పలమనేరు జాతీయ రహదారిలో శెట్టిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ముగ్గురు చిన్న వయసులోనే ఇలా ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. వారి కుటుంబాలకు చంద్రబాబు తన సంతాపం తెలియజేశారు. ఆదివారం తెల్లవారుజామున కుప్పం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుడుపల్లి మండలంలోని చిన్నశెట్టిపల్లిలో అతి వేగంగా దూసుకువచ్చిన లారీ ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వైద్య విద్యార్థులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారులో వైద్య విద్యార్థులు కుప్పంకి వస్తున్న సమయంలో కారును లారీ ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టింది. దీంతో లారీ చక్రాల కింద పడటంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతులు వికాస్, కల్యాణ్, ప్రవీణ్‌గా పోలీసులు గుర్తించారు.

# పోలీసులు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి.. ఎల్.ఎస్ చౌహన్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొని కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్ చౌహన్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లాలో వెయ్యి మంది పోలీసు అధికారులు, 300 మంది హోంగార్డులు ఉన్నారని పేర్కొన్నారు.

పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు మొదలుకొని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కావలసిన వారు కంటి అద్దాలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వైద్యులు చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి తన చేతుల మీదుగా కొంతమంది అధికారులకు ఉచిత కళ్ళద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, అడిషనల్ ఎస్పీ రాములు, డి.ఎస్.పి మహేష్, ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రజలకు బలం... సేవకు మీరే ప్రతీకలు కాగలరు"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి మేళా సందర్భంగా వీడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ ఉపాధి మేళాలో భాగంగా ఉత్తరప్రదేశ్ పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్లు, దానితో సమాన హోదాగల నాగరిక్ పోలీస్, ప్లటూన్ కమాండర్స్, అగ్నిమాపక విభాగం సెకండ్ ఆఫీసర్ల పోస్టులకు ప్రత్యక్ష విధానంలో ఎంపికైనవారికి నియామక పత్రాలను ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా–బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉపాధి మేళాను ఉద్దేశించి దాదాపు ప్రతివారం ప్రసంగించే అవకాశం లభిస్తోందంటూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ వ్యవస్థల్లో సామర్థ్యానికి, నవ్య ఆలోచన విధానానికి తగిన ప్రతిభావంతులైన యువత దేశానికి నిరంతరం లభించడంపై తనకెంతో సంతోషంగా ఉందన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇవాళ్టి ఉపాధి మేళా ప్రత్యేకతను వివరిస్తూ– ఈ నియామకాలతో 9 వేల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ బలోపేతం అవుతుందని, తద్వారా ప్రజల్లో భద్రత భావన పెరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థలో 2017 నుంచి 1.5 లక్షలకుపైగా కొత్త నియామకాల వల్ల ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఉపాధి, భద్రత రెండూ మెరుగయ్యాయని ప్రధాని అన్నారు. దేశంలో శాంతిభద్రతలకు, అభివృద్ధి ధోరణికి ప్రతీకగా ఉత్తరప్రదేశ్ గుర్తింపు పొందిందని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. ఆ మేరకు శాంతిభద్రతల విధ్వంసం, మాఫియా విజృంభణకు ఆలవాలమైన పూర్వ దుస్థితి అంతమైందని ఉద్ఘాటించారు. దీంతో ఉపాధి, వ్యాపారం, పెట్టుబడులు వంటి కొత్త అవకాశాలకు బాటలు పడ్డాయని చెప్పారు.

రాష్ట్రంలో ద్వంద్వ చోదక ప్రభుత్వ కృషిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ– కొత్త విమానాశ్రయాలు, ప్రత్యేక రవాణా కారిడార్, కొత్త రక్షణరంగ కారిడార్, కొత్త మొబైల్ తయారీ యూనిట్లు, ఆధునిక జలమార్గాలు, అపూర్వ ఉపాధి అవకాశాలు సృష్టించగల కొత్త మౌలిక సదుపాయాల జాబితాను ప్రధాని ఏకరవుపెట్టారు. అత్యధిక ఎక్స్'ప్రెస్'వేలుగల ఉత్తరప్రదేశ్‌లో రహదారులు నిరంతరం అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. వీటివల్ల ఉపాధి సృష్టితోపాటు రాష్ట్రాల్లో మరిన్ని ప్రాజెక్టులకు మార్గం సుగమం అవుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ఊతమివ్వడం వల్ల ఉపాధి అవకాశాలు పెరిగాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవలి ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో ఉత్సాహభరిత స్పందన గురించి చెబుతూ– అది రాష్ట్రంలో ఉపాధికి ఏ విధంగా ఉత్తేజమిస్తుందో కూడా శ్రీ మోదీ వివరించారు.

"ఉపాధి, భద్రతల సంయుక్త శక్తి ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజం ఇస్తోంది" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ముద్ర పథకం కింద రూ.10 లక్షలదాకా పూచీకత్తులేని రుణాలు, ఒక జిల్లా–ఒక ఉత్పత్తి పథకం, 'ఎంఎస్ఎంఇ' రంగం నిరంతర విస్తరణ, శక్తిమంతమైన అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థ వగైరాను ఈ సందర్భంగా ఉదాహరించారు.

నేటి ఉపాధి మేళాలో నియామక లేఖలు పొందినవారిని ఉద్దేశించి మాట్లాడుతూ– కొత్త బాధ్యతలతోపాటు వారికి ఎదురుకాగల కొత్త సవాళ్ల గురించి ప్రధాని ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా కొత్తదేదైనా నేర్చుకోవాలనే జిజ్ఞాసను సజీవంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానం, ప్రగతి దిశగా నిరంతర కృషి చేయాల్సిందిగా ఉద్బోధించారు. "మీరు పోలీసు ఉద్యోగంలో చేరాక మీ చేతికో 'లాఠీ' వస్తుంది. కానీ, దేవుడు మీకొక హృదయం కూడా ఇచ్చాడని మరువకండి. కాబట్టి, వివేచనతో మెలగుతూ వ్యవస్థలోనూ వివేచన నింపండి" అని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. వివేచన వికాసంలో శిక్షణ పాత్రను కూడా ఆయన ఉటంకించారు. నేటి ఆధునిక ప్రపంచంలో సైబర్ నేరాలు, ఫోరెన్సిక్ సైన్స్ వంటివాటిపై అవగాహన స్మార్ట్ పోలీస్ విధులకు దోహదం చేస్తుందని సూచించారు. సమాజానికి భద్రత కల్పించడంతో పాటు కొత్త దిశ నిర్దేశించి బాధ్యత కూడా కొత్తగా నియమితులైనవారికి ఉంటుందని ప్రధాని స్పష్టం చేశారు. కాబట్టి, ''ప్రజలకు బలం, సేవాప్రదానంలో మీరే ప్రతీకలు కాగలరు" అంటూ ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు.

# సిఇఒగా బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యానికి స్వాగతం పలికిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్రీ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం శనివారం బాధ్యతలు స్వీకరించారు.

ఛత్తీస్‌గఢ్ కేడర్ కు చెందిన 1987 ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (భారతీయ పరిపాలనాధికారి) అయిన శ్రీ సుబ్రహ్మణ్యం గత మూడు దశాబ్దాలలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జమ్ముడ కాశ్మీర్‌లో ప్రముఖ బాధ్యతలను నిర్వహించడమే కాక ప్రపంచ బ్యాంకులో కూడా పని చేశారు. ఆయన వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, జమ్ము ఉ కాశ్మీర్ ప్రధాన కార్యదర్శిగా, ఛత్తీస్‌గఢ్ ల ప్రధాన కార్యదర్శిగాను, ప్రధానమంత్రి కార్యాలయంలో బాధ్యతలను నిర్వహించారు.

భారత ప్రభుత్వ పబ్లిక్ పాలసీ థింక్ ట్యాంక్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ, గౌరవనీయ ప్రధానమంత్రి నాపై ఉంచి విశ్వాసం, బాధ్యతలను వినయపూర్వకంగా స్వీకరిస్తున్నాను, ఆయన అంచనాలకు తగ్గట్టుగా ఎదిగేందుకు నా వంతు ప్రయత్నాలు చేస్తానని, శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

# మేఘాలయలో ప్రతి ఓటరుకూ చేరువయ్యే దిశగా 'ఇసిఐ' కృషికి ప్రధానమంత్రి ప్రశంస




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: మేఘాలయలో అర్హులైన ప్రతి ఓటరు సులువుగా ఓటు వేయగలిగేలా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) చేసిన వినూత్న కృషిలో పాలుపంచుకున్న వారందరినీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. కాగా, మేఘాలయలోని 59 శాసనసభ స్థానాల్లో విధి నిర్వహణ కోసం 974 బృందాలను 'ఇసిఐ' నియమించింది.

ఈ నేపథ్యంలో ఆయా బృందాలు గంటల తరబడి శ్రమించి సంక్లిష్ట ప్రాంతాలకు చేరుకుంటున్నాయి. ఇందులో భాగంగా కేవలం 35 మంది ఓటర్లు మాత్రమేగల దుర్గమ ప్రాంతం కమ్సింగ్ పోలింగ్ కేంద్రానికి కూడా వారు చేరుకున్నారు. ఆ విధంగా ప్రతి ఓటరు తమ హక్కును కోల్పోకుండా చూడటం కోసం పోలింగ్ సామగ్రి రవాణాకు సంప్రదాయ ఖాసీ బుట్టలను ఉపయోగించారు. దీనిపై మేఘాలయ పీఐబీ విభాగం ట్వీట్‌కు ప్రతిస్పందనగా ప్రధానమంత్రి చేసిన ట్వీట్‌లో:

"అర్హతగల ప్రతి ఓటరు సులువుగా ఓటు వేయగలిగేలా భరోసా ఇవ్వడంలో 'ఇసిఐ' చేసిన వినూత్న కృషికి ఇది మరొక నిదర్శనం. ఈ పోలింగ్ బృందాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు. ఓటర్లు రికార్డు స్థాయిలో తమ హక్కు వినియోగించుకునేలా, మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా స్ఫూర్తినివ్వాలి" అని అందులో ఆకాంక్షించారు.

# పీఎం-కిసాన్ పథకం కింద 8 కోట్ల మందికి పైగా లబ్దిదారు రైతులకు రూ.16,800 కోట్లకు పైగా 13వ విడత మొత్తాన్ని కర్ణాటకలోని బెలగావిలో విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం–కిసాన్) పథకం కింద ఒక్కో రైతుకు రూ.2000 రేపు విడుదల చేయనున్నారు. ఈ పథకం కింద, 8 కోట్ల మందికి పైగా రైతుల ఖాతాల్లో రూ.16,800 కోట్లకు పైగా మొత్తం నేరుగా జమ అవుతుంది.

పీఎం–కిసాన్ 13వ విడత విడుదల కార్యక్రమం కర్ణాటకలోని బెలగావిలో జరుగుతుంది. భారతీయ రైల్వే శాఖ, జల్ జీవన్ మిషన్ విభాగం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్, ఆ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా హాజరవుతారు. లక్ష మందికి పైగా పీఎం కిసాన్, జల్ జీవన్ మిషన్ లబ్దిదార్లు ఈ కార్యక్రమానికి హాజరవుతారని అంచనా. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూడాలన్న ఆసక్తి ఉన్నవారు https://lnkd.in/gU9NFpd యూఆర్ఎల్ ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ప్రత్యక్ష ప్రసారాలను https://pmindiawebcast.nic.in/లో చూడవచ్చు.

పీఎం కిసాన్ 11, 12వ విడతలను గతేడాది మే, అక్టోబర్ నెలల్లో ఇచ్చారు. 13వ విడత విడుదల ద్వారా, భారతదేశ రైతులను ఆదుకోవడంలో, వారి జీవనోపాధి లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడంలో కేంద్ర ప్రభుత్వం తన నిబద్ధతను చాటుతోంది. పీఎం కిసాన్ పథకం వల్ల దేశవ్యాప్తంగా రైతులు గణనీయమైన ప్రయోజనాలు అందుకున్నారు. తాజా విడత కూడా వారి ఆదాయాలను మరింత పెంచి, వ్యవసాయ రంగ వృద్ధికి తోడ్పడుతుంది.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2019లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించారు. కొన్ని నిర్దిష్ట మినహాయింపులకు లోబడి, సాగు భూమి ఉన్న రైతు కుటుంబాలకు ఆర్థిక మద్దతు అందించడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6000ను మూడు విడతలుగా రూ.2000 చొప్పున నేరుగా లబ్ధిదారు బ్యాంకు ఖాతాల్లోకి విడుదల చేస్తారు.

నిర్దిష్ట మినహాయింపు లోబడి దేశంలోని అన్ని రైతు కుటుంబాలు పీఎం కిసాన్ అందుకోవడానికి అర్హులు.

ఇప్పటివరకు, రూ.2.25 లక్షల కోట్లకు పైగా నగదును 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు, ప్రధానంగా చిన్న ఉ సన్నకారు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అందించింది. ముఖ్యంగా, కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో, అవసరంలో ఉన్న నిరుపేద రైతులను ఆదుకోవడానికి వివిధ విడతల్లో రూ.1.75 లక్షల కోట్లను పంపిణీ చేశారు. ఈ పథకం కింద 3 కోట్ల మందికి పైగా మహిళా రైతులు రూ.53,600 కోట్లుకు పైగా ప్రయోజనం పొందారు.

ఈ పథకం ద్వారా అందించిన నిధులు గ్రామీణ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించాయి, రైతుల రుణ భారాన్ని తగ్గించాయి, వ్యవసాయ పెట్టుబడులను పెంచాయి. రైతులు రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని కూడా ఈ పథకం పెంచింది, దీనివల్ల మరింత ఉత్పాదక పెట్టుబడులు సాధ్యమయ్యాయి. ఐఎఫ్‌పీఆర్ఐ ప్రకారం, పీఎం కిసాన్ ద్వారా అందుతున్న డబ్బు లబ్ధిదార్ల వ్యవసాయ అవసరాలు తీర్చడానికి వారి కుటుంబాల్లో విద్య, వైద్యం, వివాహం వంటి ఇతర ఖర్చులను తీర్చడంలో సహాయపడుతోంది.

# ఔషధాలు నాణ్యతా నిబంధనల అమలుపై 2 రోజుల చింతన్ శివిర్ ప్రారంభం




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:"ఔషధాలు: నాణ్యతా నిబంధనల అమలు"పై రెండు రోజుల చింతన్ శివిర్‌ను కేంద్ర ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమం మరియు రసాయనాలు ఉ ఎరువుల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు ఇక్కడ ప్రారంభించారు. ఆయనతో పాటు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, రసాయన మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్ మరియు, లోకాయుక్త ఉప–లోకాయుక్త మహారాష్ట్ర శ్రీ సంజయ్ భాటియా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలు/యుటిల నుండి ఆరోగ్య కార్యదర్శులు ఉ డ్రగ్ రెగ్యులేటర్లు మేధోమథన సమ్మేళనంలో పాల్గొంటున్నారు.

డా. మన్సుఖ్ మాండవియా తన ప్రారంభ ప్రసంగంలో, చర్చా వేదిక యొక్క లక్ష్యాన్ని నొక్కిచెప్పారు, "చింతన్ శివిర్ అనేది ఫార్మా మరియు ఆరోగ్య రంగాలలోని వాటా మరియు లబ్దిదారులందరికీ దృఢమైన నియంత్రణ వ్యవస్థలను నిర్మించడానికి సమగ్ర మరియు సమన్వయ విధానాల కోసం మార్గాలను చర్చించడానికి ఒక వేదిక. కేంద్రం మరియు రాష్ట్రాల్లోని వివిధ ఏజెన్సీలు, ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం దేశంలో తయారు చేయబడిన మరియు దేశీయ మరియు అంతర్జాతీయ వినియోగదారులచే వినియోగించబడే ఔషధాలు అత్యధిక నాణ్యతతో మరియు ప్రపంచ ప్రామాణిక ఉత్పత్తి నాణ్యత ప్రమాణాలకులకు కట్టుబడి ఉండేలా చూసుకోవడంలో ముఖ్యమైన విధానాలను ఏర్పరుస్తాయి. ఇది మనం వినియోగదారులకు అత్యధిక నాణ్యతతో కూడిన ఫార్మా ఉత్పత్తులను అందిస్తాము అనే భరోసా ఇచ్చి ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్''గా పిలుబడుతున్న భారతదేశం యొక్క కీర్తిని నిలబెట్టేలా చేస్తుంది

దేశం యొక్క నియంత్రణ యంత్రాంగాలు కాలానుగుణంగా అదే సమయంలో స్థిరంగా ఉండే నిష్కళంకమైన ప్రమాణాలను కలిగి ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యమైనది అని కేంద్ర ఆరోగ్య మంత్రి చెప్పారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు రాష్ట్ర సంస్థలు సహకార సమాఖ్య స్ఫూర్తితో పని చేయడం, ఒకదానికొకటి బలాన్ని పెంచుకోవడం మరియు నియంత్రణ వ్యవస్థల్లోని లోపాలను తొలగించడానికి సంయుక్తంగా పని చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. సహకార మేధోమథనం యొక్క రెండు రోజులలో చర్చలను సుసంపన్నం చేయడానికి వారి క్షేత్ర స్థాయి అనుభవం నుండి వారి జ్ఞానం మరియు అంతర్దృష్టులను పంచుకోవాలని ఆయన పాల్గొనేవారిని ప్రోత్సహించారు. "మన సామూహిక అనుభవాన్ని సమష్టి చేయడం ద్వారా మనం ఎదుర్కొనే సవాళ్లను సహకారంతో పరిష్కరించుకోవచ్చు. ఈ రెండు రోజుల ముగింపులో మంథన్ బలమైన, దృఢమైన, మరియు ప్రజలకు అనుకూలమైన యంత్రాంగాలను నిర్మించడానికి గొప్ప జ్ఞానాన్ని అందిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

"భారత్‌లో తయారయ్యే ఔషధాలు పై వినియోగదారుల విశ్వాసాన్ని మనం ఎలా నిలబెట్టగలం? ఇతర దేశాలు అనుకరించే విధంగా భారతీయ ఔషధ నియంత్రణ వ్యవస్థను ప్రపంచంలోనే అత్యుత్తమ మైనదిగా మార్చేందుకు సుస్థిరంగా కృషి చేయాలని వాటాదారులందరినీ నేను కోరుతున్నాను'', అని ఆయన పాల్గొనేవారికి ఉద్బోధించారు.

చింతన్ శివిర్‌ను కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఓనీఊఈచి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ (ఆనీఖ) సహకారంతో నిర్వహిస్తుంది. ఈ ఈవెంట్ లబ్దిదారులను ఒకచోట చేర్చింది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, రాష్ట్రాలు/యూ టీ ల ఆరోగ్య కార్యదర్శులు, రాష్ట్రాలు/యూ టీ ల డ్రగ్ కంట్రోలర్‌లు, పరిశ్రమ సంఘాలు మొదలైనవి ఉమ్మడి వేదికలో పాల్గొన్నారు. సదస్సు లో పాల్గొనేవారు ధృడమైన నియంత్రణ వ్యవస్థను నిర్మించటానికి అవసరమయ్యే అన్ని అంశాలు గురించి వివిధ కోణాలపై ఆలోచనలు చేస్తారు. దేశీయ మరియు ప్రపంచ మార్కెట్‌లో ఔషధాల నాణ్యతపై నమ్మకం మరియు విశ్వాసాన్ని పెంపొందించడంపై చర్చలు ఉన్నాయి. అంచనా ; ఔషధాల నాణ్యత నియంత్రణలో పారదర్శకత మరియు జవాబుదారీతనం; క్షేత్ర స్థాయిలో నాణ్యత, భద్రత మరియు సమర్థత యొక్క సమర్థవంతమైన అమలు; భారతీయ ఫార్మకోపియా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం; ఫార్మకోవిజిలెన్స్ మరియు మెటీరియోవిజిలెన్స్ ప్రోగ్రామ్‌ల కోసం బలమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం; అన్ని నియంత్రణ కార్యకలాపాల కోసం ఏకీకృత ఐ టీ ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించడం; సులభ నరళ వాణిజ్యాన్ని ప్రోత్సహించడంతోపాటు రాష్ట్రాలు మరియు కేంద్రం అంతటా నియంత్రణ సామర్థ్యాన్ని అంచనా వేయడం; మరియు ఫార్మాస్యూటికల్స్ మరియు వైద్య పరికరాల నియంత్రణ కోసం రాష్ట్రాలు మరియు జాతీయ రెగ్యులేటర్ల స్థాయిలో సామర్థ్యం పెంపుదల వంటి పలు అంశాలపై ఈ సదస్సు లో చర్చిస్తారు.

ఈ మేధోమథన సదస్సు కు తమను ఆహ్వానించినందుకు మరియు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమమైన జాతీయ ఫార్మా రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి తమ ఆలోచనలు, సూచనలు మరియు అంతర్దృష్టులను పంచుకోవడానికి ఏకైక అవకాశాన్ని అందించినందుకు పాల్గొనేవారు కేంద్ర ఆరోగ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ రాజేష్ భూషణ్, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి, కేంద్ర ఫార్మా సెక్రటరీ శ్రీమతి. ఎస్ అపర్ణ, ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బాహ్ల్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్ గోపాలకృష్ణన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈఓ శ్రీ జి కమల వర్ధనరావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డాక్టర్ అతుల్ గోయెల్ మరియు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా డా.రాజీవ్ రఘువంశీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ రాజీవ్ వాధావన్, డాక్టర్ ఎన్ యువరాజ్, జాయింట్ సెక్రటరీ, కెమికల్ ఉ ఫెర్టిలైజర్స్ నీతి ఆయోగ్ సీనియర్ అధికారులు మరియు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నుండి ఎన్ పీ పీ ఏ, డీ జీ హెచ్ ఎస్, ఐ సీ ఎం ఆర్ నైపర్లు, సెంట్రల్ డ్రగ్ లేబొరేటరీలు ప్రతినిధులు రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో పాల్గొన్నారు.

# ప్రయివేట్ స్కూళ్లలో పేద విద్యార్థుల ఉచిత ప్రవేశానికి మార్గదర్శకాలు విడుదల

అమరావతి, ఫిబ్రవరి 27:తప్పనిసరి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రయివేట్ స్కూళ్లలో పేద విద్యార్థుల ఉచిత ప్రవేశానికిగాను 2023–24 ఏడాదికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూళు తమ సంస్థల్లో 25 శాతం సీట్లు పేద, బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించాల్సి ఉంటుంది. అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలతో మార్చి 4వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు. మార్చి 6 నుంచి 16వ తేదీలోపు ప్రయివేట్ స్కూళ్లు అన్ని పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు.

పద్దెనిమిదో తేదీ నుంచి ఏప్రిల్ ఏడో తేదీ వరకు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. విద్యార్థులు పేర్లను నమోదు చేసుకునేందుకు ఆ స్కూల్ హెడ్ మాస్టర్, ప్రిన్సిపల్ సహాయం తీసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 9 నుండి 12వ తేదీ వరకు విద్యార్థుల అర్హతలను నిర్ణయిస్తారు. ఏప్రిల్ 13వ తేదీన ఫస్ట్ రౌండ్ లాటరీ రిజల్ట్స్‌ను ప్రకటిస్తారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 21వ తేదీ వరకు స్కూళ్లలో విద్యార్థుల అడ్మిషన్ జరుగుతుంది. ఏప్రిల్ 25వ తేదీన రెండో దశ లాటరీ ఫలితాలను ప్రకటిస్తారు. 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్కూళ్లలో విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ జరుగుతుంది. తల్లితండ్రులకు ఏమైనా అనుమానాలుంటే 14417 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చునని ప్రవీణ్ ప్రకాశ్ తెలిపారు.

# బ్లాక్ మార్కెట్ లో ఎరువులు, క్రిమిసంహారక మందులు

అమరావతి, ఫిబ్రవరి 27: రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఎరువులు, పురుగు మందుల దుకాణాలు రైతులను దోచు కుంటున్నాయి. ఎమ్మార్పీ కన్నా అధికంగా వసూలు చేసున్న వ్యాపారులు రైతన్న జేబుకు చిల్లు పెడుతున్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా భరోసా ఇస్తూ చర్యలు చేపడుతుంటే,?మరోవైపు దళారులు, వ్యాపారులు పెద్ద ఎత్తున ఎరువులు, పురుగు మందుల అమ్మకాల రూపంలో వారిని అర్థికంగా కొల్లగొడుతున్నారు. ఒక్క ధరల విషయంలోనే కాక.. అనుమతి లేని విక్రయాలు, అక్రమ నిల్వలు, రికార్డుల అవకతవకలు వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు విజిలెన్స్ నిగ్గు తేల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు, పురుగుమందుల వ్యాపారుల అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. రైతులు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల దృష్ట్యా రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 77 హోల్‌సేల్, రి–టైల్ డీలర్లు, ఎరువులు, పురుగు మందుల వ్యాపారులపై దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డీజీ శంకబ్రత బాగ్చీ ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందాలు ఏకకాలంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్లు గుర్తించారు. యూరియా, డిఏపి ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయాలు జరుపుతున్నారు.అదేవిధంగా ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించి పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూశాయి.

ఈ–పోస్ యంత్రం, బుక్ బ్యాలెన్స్‌కు, ఎరువుల నిల్వలకు మధ్య చాలా వ్యత్యాసాన్ని గుర్తించారు. అనేక చోట్ల 'ఓ' ఫారం లేకుండా ఎరువులు విక్రయించడం, స్టాక్ రిజిస్టర్లను సరిగ్గా నిర్వహించకపోవడం వంటి వైఫల్యాను కనుగొన్నారు. బిల్ బుక్స్, స్టాక్ బోర్డులు అప్‌డేట్ కాకపోవడం, పురుగుల మందుల లైసెన్స్‌కు సంబంధించి పరిగణనలోకి తీసుకునే ప్రిన్సిపల్ సర్టిఫికెటలు లేకుండా విక్రయాలు జరపడం వంటి అంశాలు విజిలెన్స్ తనిఖీల్లో ప్రధానంగా బట్టబయలయ్యాయి. దీంతో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయించడంపై లీగల్ మెట్రాలజీ చట్టం 2007 సెక్షన్ 18/36 కింద అధికారులు రెండు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా డీలర్లపై ఆరు కేసులు నమోదు చేశారు.

# ఎంఐఎం పార్టీ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**– మార్చి మొదటి వారంలో నాంపల్లి ఎమ్మెల్యే.. రెండవ వారంలో ఎంఐఎం జిల్లా ఇన్చార్జి పర్యటన**

**–ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): మార్చి రెండవ తేదీన ఎంఐఎం పార్టీ ఆవిర్భవించి 65 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ కార్యాలయం దారుసలామ్ లో నిర్వహించే 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాల్లో ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. మార్చి నెల మొదటి వారంలో నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పర్యటన ఉంటుందని, మార్చి నెల రెండవ వారంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ యాసర్ అర్ఫాత్ పర్యటిస్తారన్నారు.

బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో పార్టీని నగరంలో 35 డివిజన్లలో క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు, బూత్ స్థాయి లో కన్వీనర్లను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లను నియమించే ప్రక్రియ ఉంటుందన్నారు. దీనికి సంబంధించి నటువంటి ఒక సమీక్ష సమావేశం అవగాహన సదస్సు సైతం ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో యువత రాజకీయ రంగంలో రాణించాలంటే అందుకు చదువు మూల కారణమని యువత పెడదారిన పట్టకుండా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, ఉన్నతమైనటువంటి చదువులు చదివి, సమాజ స్థితి గతులపై మంచి ప్రావీణ్యం, అవగాహన పొందాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ముంబైలో జరిగిన జాతీయ తొలి రాజకీయ సమ్మేళనంలో దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.

# ఇటలీ పడవ ప్రమాదంలో 59కి పెరిగిన మృతుల సంఖ్య

కట్రో, ఫిబ్రవరి 27:ఇటలీ పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఇవాళ మరో 19 మంది మృతదేహాలు లభ్యం కావడంతో మొత్తం మృతుల సంఖ్య 59కి చేరుకుంది. ఆదివారం ఉదయం దక్షిణ కలాబ్రియా రీజియన్‌లో భారీ బండరాయిని ఢీకొట్టి పడవ మునిగిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో మొత్తం 200 మంది ఉన్నారు. వారిలో 59 మంది మరణించగా, 81 మంది ప్రాణాలతో బయటపడ్డారు.

రెస్క్యూ టీమ్స్ కాపాడిన 81 మందిలో 20 మందికి గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా మరణించిన 59 మంది 12 మంది చిన్నారులు ఉన్నారు. ప్రమాద సమయంలో పడవలో సామర్థ్యానికి మించి జనం ఉండటం.. సముద్రంలో బలమైన ఈదురు గాలులు వీయడం ప్రమాదానికి కారణమైందని ఇటాలియన్ కోస్ట్‌గార్డ్స్ తెలిపారు.ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ దేశాలకు చెందిన వలసదారులు యూరప్‌కు వెళ్తుండగా పడవ ప్రమాదం జరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి ప్రమాదకర పరిస్థితుల్లో యూరప్ దేశాలకు వెళ్తూ వలసదారులు మృతిచెందిన ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. 2022లో సముద్ర మార్గంలో ఇటలీకి వచ్చిన వలసదారుల సంఖ్య 14,000 కాగా, అంతకుముందు ఏడాది ఆ సంఖ్య కేవలం 5,200 మాత్రమే ఉండెనని అధికారులు చెబుతున్నారు.

# సర్వసభ్య సమావేశం నిర్వహించాలి.. కలెక్టర్‌కు రైతుల నోటీసులు



నిజామాబాద్, ఫిబ్రవరి 27:నిజామాబాద్ సహకార చక్కర కర్మాగారనీ (ఎన్ సి ఎస్ ఎఫ్) సారంగాపూర్ రైతు వాటాదారుల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును చెరుకు రైతులు కోరారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ కార్యాలయానికి సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం ప్రజావాణిలో కలెక్టర్ కు సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నోటీసులు అందజేసి మాట్లాడారు. ప్రతి సంవత్సరం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం గత 14 సంవత్సరాలుగా నిర్వహించలేదని వాపోయారు.

ఈ సంవత్సరం సహకార చట్టం బైలా నెంబర్ 28ఏ ప్రకారం సర్వసభ్య సమావేశం జరుపుటకు చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ కు నోటీసులు అందజేశామని రైతులు సాయరెడ్డి, లక్ష్మారెడ్డి తెలిపారు. నోటీసులు ఇచ్చిన నెలరోజులలోపు సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని, ఒకవేళ మార్చి 28వ తేదీలోపు సర్వసభ్య సమావేశం నిర్వహించకపోతే అత్యధిక చెరుకు సరఫరా రైతు వాటాదారుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు వాటాదారులు చెరుకు రైతులు తెలిపారు. కలెక్టర్ వెంటనే స్పందించి సర్వసభ్య సమావేశం నిర్వహించి చెరుకు రైతులను ఆదుకోవాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఆకుల పాపయ్య, వెంకట్ రెడ్డి, బి లక్ష్మా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# 28న డ్రిబ్రూఘర్‌లో తన తొలి ప్రయాణాన్ని ముగించనున్న 'ఎంవీ గంగా విలాస్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జనవరి 13న వారణాసి నుండి ప్రారంభించిన, ప్రపంచంలోనే అతి పొడవైన నదీ విహార యాత్ర నౌక 'ఎమ్‌వీ గంగా విలాస్' ఫిబ్రవరి 28న డిబ్రూఘర్‌కు చేరుకొని తన తొలి ప్రయాణాన్ని ముగించనుంది. అదే రోజు డిబ్రూఘర్‌లో భారత ప్రభుత్వ నౌకాశ్రయాలు, షిప్పింగ్ మరియు జల మార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యుఏఐ) ఈ క్రూయిజ్ నౌకకు స్వాగత వేడుకను నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల (ఎం.ఒ.పి.ఎస్.డబ్ల్యు) మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్‌తో పాటు ఇతర కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, దౌత్యవేత్తలు మరియు ఐడబ్ల్యుఏఐ ఉ ఎం.ఒ.పి.ఎస్.డబ్ల్యు అధికారులు హాజరుకానున్నారు. భారతదేశంలో తయారు చేయబడిన 'ఎంవీ గంగా విలాస్' క్రూయిజ్ నౌకకు ఈ ఏడాది జనవరి 13న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు.. ఆ తర్వాత వారణాసి నుండి ఈ నౌక తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ క్రూయిజ్ 50 రోజులలో 3,200 కి.మీల దూరం ప్రయాణించి పాట్నా సాహిబ్, బోధ్ గయ, విక్రమశిల, ఢాకా, సుదర్‌బన్స్ మరియు కాజిరంగా జాతీయ ఉద్యానవనాల మీదుగా ఫిబ్రవరి 28న డిబ్రూఘర్ చేరుకుంటుంది. భవిష్యత్తు దృష్టితో ప్రత్యేకమైన డిజైన్ ద్వారా నిర్మించబడిన ఈ క్రూయిజ్‌లో మూడు డెక్‌లు, 18 సూట్‌లు ఉంటాయి. మొత్తం 36 మంది పర్యాటకుల సామర్థ్యం దీని సొంతం. రాబోయే రెండేళ్ల కాలానికి ఈ క్రూయిజ్ నౌకలో ప్రయాణిం చేందుకు సంబంధించిన బుకింగ్లు పూర్తయ్యాయి.

కొత్త అధ్యాయాన్ని తెరతీస్తుంది.. మంత్రి శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ 'ఎంవీ గంగా విలాస్' భారతదేశం, బంగ్లాదేశ్‌లను రివర్ క్రూయిజ్ మ్యాప్‌లో నిలిపిందని, తద్వారా భారత ఉపఖండంలో పర్యాటకం మరియు సరుకు రవాణా కోసం కొత్త సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. ఆధ్యాత్మికతను కోరుకునే పర్యాటకులు కాశీ, బోధ్ గయ, విక్రమశిల, పాట్నా సాహిబ్ వంటి ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉంది మరియు ప్రకృతి వైవిధ్యాన్ని చూసే ఆసక్తి కలిగినవారు సుందర్‌బన్స్ మరియు కాజిరంగా వంటి గమ్యస్థానాలను కూడా ఈ క్రూయిజ్ ప్రయాణం కవర్ చేస్తుంది. ఈ మార్గం భారతదేశం మరియు బంగ్లాదేశ్‌కు అంతర్గత జలమార్గాల ద్వారా సరుకు రవాణాకు కొత్త అధ్యాయాన్ని తెరతీస్తుంది. ఇప్పుడు ఈ ప్రయాణం ద్వారా, పర్యాటకులు అనుభవపూర్వకమైన జలయానంలో ప్రయాణించడానికి, భారతదేశం మరియు బంగ్లాదేశ్ యొక్క కళ, సంస్కృతి, చరిత్ర మరియు ఆధ్యాత్మికతను తెలుసుకొనేందుకు అవకాశం కలిపిస్తుంది. '' అని అన్నారు. జాతీయ జలమార్గాల (ఎన్.డబ్ల్యు) ద్వారా సరుకు రవాణాకు ఈశాన్య భారతానికి భారీ సామర్థ్యం ఉంది. ఈ జాతీయ జలమార్గాలు అస్సాం, నాగాలాండ్, త్రిపుర, మణిపూర్, మిజోరాం మరియు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోతట్టు ప్రాంతాలకు కనెక్టివిటీని అందిస్తాయి. ఈ రాష్ట్రాలను భారతదేశ ప్రధాన భూభాగంతో మరియు ఇండో- బంగ్లాదేశ్ ప్రోటోకాల్ మార్గం ద్వారా కోల్‌కతా మరియు హాల్దియా సముద్ర ఓడరేవులతో కలుపుతుంది. ఈశాన్య ప్రాంతంలో ఐడబ్ల్యుఏఐ ద్వారా ఫెయిర్‌వే, టెర్మినల్స్ మరియు నావిగేషన్ ఎయిడ్స్ వంటి అంతర్గత జల రవాణా అవస్థాపన అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులు పూర్తయ్యాయి, వాటిలో కొన్ని పురోగతిలో ఉన్నాయి. 2017 సంవత్సరంలో నిర్వహించిన ఐ.డబ్ల్యు.ఎ.ఐ అంతర్గత అధ్యయనం ప్రకారం, 49 ఎంఎంటీపీఏల కార్గోను ఈశాన్య ప్రాంతం నుంచి ఎగుమతి, దిగుమతి అవుతుంటుంది. స్థాయినిక ఈశాన్య ప్రాంతానికి సంబంధించే ది30 ఎంఎంటీపీఏల కార్గో తరలిస్తుంది.

# శ్రీ సర్బానంద సోనోవాల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని బోలెంగ్‌లో యూనియింగ్ ఉత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ ఉ జలమార్గాలు మరియు ఆయుష్ శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, అరుణాచల్ ప్రదేశ్‌లోని బోలెంగ్‌లో ఆది సమాజం యొక్క ముఖ్యమైన పండుగ అయిన రంగుల సియాంగ్ యూనియింగ్ ఉత్సవానికి హాజరయ్యారు.

సాగు సీజన్, ఆది సమాజం యొక్క కొత్త సంవత్సరం ప్రారంభం, వసంత రుతువుల ఆగమనం మరియు సమాజం మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి గొప్ప మార్గంగా చెప్పడానికి యూనియింగ్ పండుగ జరుపుకుంటారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ, "ఈ రోజు ఇక్కడ జరిగే పవిత్రమైన రంగుల సియాంగ్ యూనియింగ్ ఉత్సవానికి హాజరుకావడం ఆనందంగా ఉంది. మన అరుణాచల్ ప్రదేశ్ ప్రజలు, మరియు ఈశాన్య భారతదేశం యొక్క సంస్కృతి మరియు సంప్రదాయాలు దేశానికి ప్రత్యేకమైన నిధి. ఆది సమాజంలో ఇటువంటి పవిత్రమైన ఆరాధన, వేడుక సంబరాల ప్రదర్శనను చూడడం నాకు చాలా సంతోషాన్నిస్తుంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తికి ఇది సరైన ఉదాహరణ. మీరు ప్రేమ, కరుణ మరియు శ్రద్ధతో ప్రకృతి మాత ప్రసాదాన్ని జరుపుకుంటున్న సందర్భంగా నా సోదరులు మరియు సోదరీమణులందరికీ ఈ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి నేను ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటాను" అని ఆయన అన్నారు.

ఈ ఉత్సవానికి అరుణాచల్ తూర్పు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ ఎంపీ అయిన తపిర్ గావ్ కూడా హాజరయ్యారు.

# సంపద, ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమల ఆధారిత స్టార్టప్‌లను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్న కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ (స్వతంత్ర బాధ్యత) సహాయ మంత్రి ; పీఎంవో, సిబ్బంది, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి,, అంతరిక్ష శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సంపద, ఉద్యోగాలను సృష్టించేందుకు పరిశ్రమల ఆధారిత స్టార్టప్‌లను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ) 37వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ, ఎన్ఐఐ ఢిల్లీలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జితేంద్ర సింగ్, స్టార్ట్-అప్‌ల బూమ్‌ను కొనసాగించడానికి పరిశ్రమల ద్వారా సమాన భాగస్వామ్యం, బాధ్యతతో సమాన వాటా కోసం పిలుపునిచ్చారు.

పరిశ్రమ మొదటి నుంచీ థీమ్/సబ్జెక్ట్/ఉత్పత్తిని గుర్తించి, ప్రభుత్వంతో సరిపోయే ఈక్విటీని పెట్టుబడి పెట్టినట్లయితే స్టార్టప్‌లు స్థిరంగా మారుతాయని మంత్రి అన్నారు. దేశంలో "ఇన్నోవేషన్ ఎకో-సిస్టమ్"ని ప్రోత్సహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో నిధులు అడ్డంకి కాబోవని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ ఆలోచనకు ఉదాహరణగా, భారతదేశం టీకా వ్యూహం ఫార్మా, పరిశ్రమ, విద్యాసంస్థలను భాగస్వామ్యంతో ప్రస్తుత, సాధ్యమయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో దృష్టి సారించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వెనుక దీర్ఘకాలంలో స్థిరమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉండటం, భారతదేశ యువతకు స్థిరమైన జీవనోపాధిని అందించడం ముఖ్యమని తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు.

బయోటెక్ పరిశోధకులు, స్టార్ట్-అప్‌ల కోసం గత సంవత్సరం తాను సింగిల్ నేషనల్ పోర్టల్ ''బయోఆర్ఆర్ఎపి''ని ప్రారంభించానని, అలాగే దేశంలో బయోలాజికల్ రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ యాక్టివిటీకి రెగ్యులేటరీ అనుమతిని కోరుతున్న వారందరినీ తీర్చడానికి, తద్వారా భారీ ఉపశమనాన్ని అందించాలని మంత్రి సూచించారు. "ఈజ్ ఆఫ్ సైన్స్ అలాగే ఈజ్ ఆఫ్ బిజినెస్". భారతదేశం గ్లోబల్ బయో-మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారడానికి సిద్ధంగా ఉందని, 2025 నాటికి ప్రపంచంలోని మొదటి 5 దేశాలలో స్థానం పొందుతుందని ఆయన నొక్కి చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ భారత దేశం స్వంత మాలిక్యూల్ అభివృద్ధి కోసం ప్రస్తావిస్తూ భారతీయ సమస్యల కోసం, భారతీయ నివారణలను తప్పనిసరిగా రూపొందించాలని అన్నారు. బయోటెక్నాలజీ రేపటి సాంకేతికత అని, ఐటి ఇప్పటికే సంతృప్త స్థానానికి చేరుకుందని ఆయన అన్నారు. అమృత్ కాల్ ఎకానమీకి బయోటెక్ కీలకమని, అలాగే భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చేందుకు కూడా కీలకమని మంత్రి ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ హయాంలో గత 8 ఏళ్లలో భారతదేశ బయో-ఎకానమీ 2014లో వి10 బిలియన్ల నుండి 8 రెట్లు పెరిగిందని డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. 2022లో వి80 బిలియన్లకు పైగా చేరుకుంది. అదేవిధంగా, బయోటెక్ స్టార్టప్‌లు గత 8 ఏళ్లలో 2014లో 52 బేసి స్టార్టప్‌ల నుండి 2022లో 5300కి అదనంగా 100 రెట్లు పెరిగాయి. ప్రతిరోజు 3 బయోటెక్ స్టార్టప్‌లు 2021లో విలీనం అయ్యాయి 2021లోనే 1,128 బయోటెక్ స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి, ఇది భారతదేశంలో ఈ రంగం వేగవంతమైన వృద్ధిని సూచిస్తుంది.

భారతదేశంలో బయోటెక్నాలజీ రంగం గత మూడు దశాబ్దాలుగా అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం ప్రైవేట్ రంగం నుండి లభించిన అపారమైన మద్దతు కారణంగా ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ బయో ఇన్ఫర్మేటిక్స్‌తో సహా వివిధ రంగాలలో గణనీయమైన కృషిని అందించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. . బయోటెక్నాలజీ రంగం గత 9 ఏళ్లలో వేగవంతమైన వృద్ధిని కనబరిచిందని, ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోని టాప్ 12 బయోటెక్నాలజీ గమ్యస్థానాలలో ఒకటిగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. బయోటెక్నాలజీ రీసెర్చ్, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లలో భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా చేయడానికి, ఆశాజనక భవిష్యత్తుకు మార్గం సుగమం చేయడానికి 2014 ముందు కాలంతో పోలిస్తే ఈ రంగానికి మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.

తన ప్రసంగంలో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ) కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో నిలవడానికి భారతదేశం 21వ శతాబ్దపు ఫౌండేషన్ టెక్నాలజీలను వేగంగా చేరుకోవాలన్నారు. భారత ప్రభుత్వం సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఇతర విషయాలతోపాటు, ప్రపంచంలోని మొదటి ఐదు శాస్త్రీయ శక్తులలో భారతదేశాన్ని నిలబెట్టాలని కోరుకుంటుంది శాస్త్రీయ పరిశోధన ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో ఇది చాలా కట్టుబడి ఉంది. దేశంలో బయోటెక్నాలజీని ప్రోత్సహించడానికి డీబీటీ నోడల్ ఏజెన్సీ అని బయోటెక్నాలజీకి సంబంధించిన అన్ని రంగాలలో ప్రాథమిక, ప్రారంభ, ఆలస్యమైన అనువాద పరిశోధన మరియు వ్యవస్థాపకత మరియు విధానాలు మరియు మార్గదర్శకాలను రూపొందించడం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ద్వారా బయోటెక్నాలజీని పెంపొందించడం ముఖ్యమని ఆయన అన్నారు. డిపార్ట్‌మెంట్ ఉత్పత్తి అభివృద్ధికి దారితీసే పరిశోధన, ఆవిష్కరణ సాంకేతికతను ప్రోత్సహించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది; నిర్మాణ సామర్థ్యాలు, మానవ వనరులు మౌలిక సదుపాయాలు రెండూ; జాతీయ అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడం. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రిషికేశ టి కృష్ణన్ ఫౌండేషన్ డే లెక్చర్‌ను అందజేస్తూ, భారత ప్రభుత్వంలో బయోటెక్నాలజీ విభాగం మాత్రమే ఐడియా నుండి తుది ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి ఎండ్-టు-ఎండ్ విధానాన్ని కలిగి ఉందని అన్నారు. . సాధారణ విత్తనం కంటే హెక్టారుకు 3 నుండి 4 రెట్లు దిగుబడి వచ్చినందున, హరిత విప్లవానికి కారణమైన బయోటెక్ లేదా ఐఆర్ 8 రకం గోధుమలు వ్యవసాయ రంగానికి గణనీయమైన కృషి చేశాయని కూడా ఆయన తెలియజేశారు.

# ఐఐఎం రాయ్‌పూర్‌లో యూత్ 20 కన్సల్టేషన్ ఈవెంట్ మొదటి రోజు యువత ఉత్సాహంగా పాల్గొన్న యువత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:రాయ్ పూర్ ఐఐఎం తన క్యాంపస్ లో రెండు రోజుల వై20 కన్సల్టేషన్ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా, అట్టహాసంగా నిర్వహించింది.

2023 ఫిబ్రవరి 25న జరిగిన మొదటి రోజు చర్చలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ తో జరిగిన యూత్ డైలాగ్ విద్యార్థులలో ఎంతో ఉత్సాహం రేకెత్తించింది. అంతకుముందు, నిన్న ఉదయం, ఐఐఎం రాయ్ పూర్ డైరెక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని, ఇతర గౌరవ అతిథుల సమక్షంలో భారత గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి రేణుకా సింగ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శ్రీ అనురాగ్ ఠాకూర్ తన ప్రసంగంలో అంతరాలను పూడ్చడంలో, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాలను అందించడంలో , ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు. 107 యూని కార్న్ లతో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ గా భారత్ అవతరించడం గర్వకారణమని మంత్రి చెప్పారు. చత్తీస్ గఢ్ యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సాటిలేని శక్తి, చైతన్యం, ఉత్సాహాన్ని కలిగి ఉన్నారని కొనియాడారు. 'మీ నెట్ వర్క్ మీ నికర విలువ' అని పేర్కొన్నారు. తమ నెట్ వర్క్ ను విస్తరించడానికి , తమ జీవితం , పని పరిధిని విస్తరించడానికి ప్రజలతో మరింత సంబంధాలను ఏర్పరచుకోవాలని కేంద్ర మంత్రి యువత ను ప్రేరేపించారు.

అంతేకాక, యువత విస్తృతమైన పరిచయం ,అనుభవాలను పొందడానికి వీలైనంత ఎక్కువ ప్రయాణించాలని ఆయన సూచించారు. "నువ్వే వర్తమానం, నువ్వే ప్రపంచానికి ఆశ" అంటూ ముగించారు. .

రాజకీయాల్లో యువత భాగస్వామ్యం, జీడీపీ పెంపు, స్వయం సాధికారత, స్వదేశానికి అంతర్జాతీయ విద్యార్థుల సహకారం తదితర అంశాలపై మంత్రితో జరిగిన సంభాషణలో యువత పలు సందేహాలు లేవనెత్తారు. ఈ సెషన్ నుండి నేర్చుకున్న ప్రధాన పాఠం ఏమిటంటే, నిరంతరం నేర్చుకోవడం,కొత్త నైపుణ్యాలను పొందడం యువతను దేశ పురోగతిలో పాల్గొనడానికి, శాంతిని ప్రోత్సహించడానికి శక్తివంతం చేస్తుంది. ఐఐఎం రాయ్ పూర్ లోగోలో ఉపయోగించిన సంప్రదాయ కళ అనురాగ్ సింగ్ ఠాకూర్ ను ఆకట్టుకుంది.

శ్రీమతి రేణుకా సింగ్ సరుతా, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి, దాని పురోగతికి దోహదపడిన స్వాతంత్ర్య సమరయోధులందరికీ నివాళులు అర్పించడానికి వై 20 కన్సల్టేషన్ కార్యక్రమం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

ప్రధాని కూడా ఈ దార్శనికతను పంచుకున్నారని, ప్రపంచ వేదికపై భారతీయ యువత ప్రాముఖ్యతను గుర్తించారని ఆమె పేర్కొన్నారు. సమస్యలను సమర్థంగా ఎదుర్కోవాలంటే బహుముఖ చర్చలు, వేదికలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రపంచ శాంతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. జమ్ముకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో ఘర్షణలను ఎలా కట్టడి చేశారో, అక్కడ ఇప్పుడు యువత అభివృద్ధి చెందుతున్న తీరు ను ఆమె ఉదహరించారు. ఈ వై20 సంప్రదింపుల సందర్భంగా జరిగే చర్చలు శాంతిస్థాపనకు తోడ్పడతాయని, వసుధైక వాసుదేవ కుటుంబం లక్ష్యాన్ని చేరుకునేందుకు దోహదపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐఐఎం రాయ్ పూర్ డైరెక్టర్ డాక్టర్ రామ్ కుమార్ కాకాని స్వాగతోపన్యాసం చేశారు, వై 20 కన్సల్టేషన్ కార్యక్రమం ప్రపంచ పరివర్తనకు శక్తివంతమైన చోదకశక్తి అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉగ్రవాదం, సోషలిస్టు గ్రూపులు, సామాజిక భూస్వామ్య వ్యవస్థ విసురుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. మానవ హక్కుల పరిరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు మధ్య సమతుల్యత సాధించడంలో ప్రభుత్వాలది కీలక పాత్ర. శాంతి, సామరస్యం నెలకొనాలంటే కమ్యూనిటీ ల మధ్య చర్చలు కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియాశీల చర్చలు, మేధోమథన సెషన్ లలో పాల్గొనాలని, తద్వారా ప్రపంచంలోని అత్యంత క్లిష్టమైన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను సృష్టించగలరని ఆయన యువతను ప్రోత్సహించారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందుఅతిథులు ఐఐఎం, రాయ్ పూర్ క్యాంపస్ ను సందర్శించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023ను భారతదేశం జరుపుకోవడంలో భాగంగా వారికి చిరుధాన్యాల అల్పాహారం అందించారు.

'వివాద పరిష్కారంలో యువతను ఛానలైజ్ చేయడం' అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు. బోడోల్యాండ్ శాంతి సంధానకర్త అస్సాం మాజీ సీఎస్ డాక్టర్ అజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, యువత శాంతి స్థాపనను అనుసరించాలని, దానిని కాపాడాలని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యవస్థపై, ప్రభుత్వంపై క్రమంగా విశ్వాసం సన్నగిల్లుతున్నట్టు కనపడుతోందని బలరాంపూర్ ఎస్పీ, ఫ్రంట్ లైన్ ఎల్ డబ్ల్యూ ఇ ఎక్స్పీరియన్స్ డాక్టర్ మోహిత్ గార్గ్ అన్నారు. ఈ ప్రాంతాలకు చెందిన యువతరంతో సన్నిహితంగా ఉండటం, వారితో సంభాషణలు జరపడం, విద్యా, సాంస్కృతిక, అథ్లెటిక్ కార్యకలాపాలతో సహా వారు పాల్గొనేలా కార్యకలాపాలను ప్లాన్ చేయడం ద్వారా ఈ నమ్మకాన్ని సంపాదించవచ్చునని సూచించారు. శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్

శ్రీ మహమ్మద్ ఐజాజ్ అసద్ మాట్లాడుతూ, ఉగ్రవాదం, హింసాత్మక చర్యలు యువత ఆకాంక్షలను అణచివేస్తున్నాయని అన్నారు. జర్మన్ లోని అంతర్జాతీయ సంఘర్షణ ప్రాంతాల ప్రఖ్యాత పాత్రికేయుడు శ్రీ రీన్ హార్డ్ బామ్ గార్టెన్ సూడాన్ లో సంఘర్షణను ప్రస్తావించారు. శాశ్వత శాంతికి ప్రేమ ఒక పునాదిగా ఉపయోగపడుతుందని సూచించారు. నెహ్రూ యువకేంద్రం యూత్ ఐకాన్ సుశ్రీ ప్రియాంక బిస్సా మాట్లాడుతూ, యుద్ధాల చర్చ ఆహారం, నీరు, వనరులు, జాతీయ భద్రతకు సంబంధించిన సమస్యలను కూడా లేవనెత్తుతుందని అన్నారు.

అనుభవాన్ని పంచుకోవడం ద్వారా శాంతిస్థాపన, శాంతి పెంపుదల , శాంతి రక్షణ పై రెండవ ప్యానెల్ చర్చను శ్రీ రజత్ బన్సాల్, ఐఏఎస్ (డిసి, బలోడాబజార్) నిర్వహించారు. ఈ సెషన్ ప్యానలిస్టులుగా బ్రిగేడియర్ బసంత్ కె పొన్వర్ (రిటైర్డ్), ఎవిఎస్ఎమ్, విఎస్ఎమ్ (కౌంటర్ టెర్రరిజం అండ్ జంగిల్ వార్ఫేర్ కాలేజ్ మాజీ డైరెక్టర్), శ్రీ రతన్ లాల్ డాంగి, ఐపిఎస్ (డైరెక్టర్, సిజి స్టేట్ పోలీస్ అకాడమీ), శ్రీ రాబ్ యార్క్ (డైరెక్టర్, రీజనల్ అఫైర్స్, పసిఫిక్ ఫోరం, యుఎస్ఎ), డాక్టర్ అదితి నారాయణి (ట్రాక్ చైర్ వై 20) ఉన్నారు. ఆయుధాల వాడకం ద్వారా సమస్యలను పరిష్కరించడం ప్రభావవంతంగా ఉండదని, అందుబాటులో ఉన్న సాధనాల కంటే ఆలోచనా విధానం ముఖ్యమన్నది ఈ సెషన్ లో కీలక అంశం.డాక్టర్ సర్వేశ్వర్ నరేంద్ర భురే, ఐఏఎస్ (డిసి రాయ్ పూర్) పర్యవేక్షించిన మూడవ ప్యానెల్ చర్చ సమాజాల మధ్య ఏకాభిప్రాయాన్ని పెంపొందించడంపై దృష్టి సారించింది. ఈ కమిటీలో ఛత్తీస్ గఢ్ లోని ముంగేలీకి చెందిన యువ నాయకుడు శ్రీ నితేష్ కుమార్ సాహు. జీన్ మౌలిన్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఫిలిప్ ఐబ్ అవోనో., ఐఐఎం రాయ్ పూర్ కు చెందిన రెండవ సంవత్సరం పిజిపి విద్యార్థిని సుశ్రీ శ్వేత కరంబెల్కర్ ఉన్నారు

# మార్చి 1వ తేదీన 75 వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోనున్న ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం) 1 మార్చి 2023న నాగ్‌పూర్‌లో 75వ వ్యవస్థాపక దినోత్సవమైన ఖాంజి దివస్‌ను జరుపుకోనుంది. ఒక రోజు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర బొగ్గు, గనులు ఉ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, బొగ్గు, గనులు ఉ రైల్వేల మంత్రిత్వ శాఖ సహాయమంత్రి శ్రీ రావ్‌సాహెబ్ పాటిల్ దాన్వే ప్రసంగించనున్నారు. భారత మైనింగ్ రంగం సాధించిన పురోగతిని, ఇటీవలి చొరవలను పట్టి చూపే ప్రత్యేక ప్రదర్శనను మధ్యాహ్నానికి ముందు జరుగనున్న సాంకేతిక సెషన్‌లో భాగంగా గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ప్రారంభించనున్నారు.

వ్యవస్థాపక దినోత్సవాలలో ఆర్థిక సంవత్సరం 2021-22 మూల్యాంకన సంవత్సరంలో నిలకడైన మైనింగ్ పద్ధతులను నిలకడగా పెంచిపోషించిన 76 ఫైవ్ స్టార్ రేటింగ్ కలిగిన గనులకు సన్మానం, వివిధ మైనింగ్ కంపెనీల ప్రెజెంటేషన్లు, ఐబిఎంపై చలనచిత్ర ప్రదర్శన, తపాలా స్టాంపులు, సావనీర్ విడుదల వంటి కొన్ని ముఖ్యాంశాలు ఉండనున్నాయి.

జాతీయ ఖనిజ విధాన సదస్సు సూచనల ఆధారంగా ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం) 1 మార్చి, 1948లో ఉనికిలోకి వచ్చింది. కేవలం సలహా సంస్థగా చిన్న స్థాయిలో అవతరించిన ఐబిఎం క్రమంగా కొన్ని ఏళ్లలో దేశ మైనింగ్, ఖనిజ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాలను నిర్వహించే ప్రధాన జాతీయ సంస్థగా అవతరించడమే కాక, చట్టబద్ధమైన నిబంధనలను అమలు చేయడం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నం కావడం వంటి ద్వంద్వ పాత్రను నెరవేరుస్తోంది.

# న్యూ ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్ 2023లో పుస్తకాలు, జర్నల్‌ల బాండాగారాన్ని ప్రదర్శిస్తున్న 'పబ్లికేషన్స్ డివిజన్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:2023 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 5 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో, 31వ 'న్యూ ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్' జరుగుతోంది. భారత ప్రభుత్వ ప్రధాన ప్రచురణ సంస్థ అయిన 'పబ్లికేషన్స్ డివిజన్', తన బాండాగారంలోని పుస్తకాలు, పత్రికలను అక్కడ ప్రదర్శిస్తోంది.

కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే పబ్లికేషన్స్ డివిజన్, న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 2023 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 5 వరకు జరుగుతున్న 31వ న్యూ ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్‌లో పాల్గొంటోంది. ఈ 9 రోజుల భారీ ప్రదర్శనను కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వతంత్ర సంస్థ నేషనల్ బుక్ ట్రస్ట్ నిర్వహిస్తోంది. భారత వాణిజ్య ప్రచార సంస్థ సహకరిస్తోంది.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ స్ఫూర్తితో, భారత స్వాతంత్ర్య పోరాటం ఉ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై గొప్ప పుస్తకాలను పబ్లికేషన్స్ డివిజన్ ఈ ప్రదర్శనలో ఉంచుతోంది. ఇక్కడ కనిపించే పుస్తకాలు సందర్శకులు, పుస్తక ప్రియుల మనస్సులను దోచుకుంటాయి. ఈ ప్రదర్శనలో కళలు, సంస్కృతి, చరిత్ర, సినిమా, ప్రముఖ వ్యక్తులు ఉజీవిత చరిత్రలు, భూమి ఉ ప్రజలు, గాంధేయ సాహిత్యం, బాలల సాహిత్యం వంటి అనేక అంశాలకు సంబంధించిన పుస్తకాలు కూడా ఉన్నాయి. పబ్లికేషన్స్ డివిజన్ ప్రత్యేకంగా ప్రచురించిన రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు, ప్రధానమంత్రుల ప్రసంగాలను కూడా ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి.

పుస్తకాలతో పాటు, పబ్లికేషన్స్ డివిజన్‌కు చెందిన యోజన, కురుక్షేత్ర, ఆజ్‌కల్, బాల్ భారతి వంటి ప్రసిద్ధ జర్నల్‌లు కూడా స్టాల్స్‌లో అందుబాటులో ఉన్నాయి. డివిజన్ ప్రచురించిన జర్నల్‌లు, ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌కు వార్షిక సభ్యత్వాలను కూడా ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. ప్రత్యేకంగా అందించే 'మన్ కీ బాత్' బుక్‌లెట్లను కూడా పబ్లికేషన్స్ డివిజన్ స్టాళ్ల నుంచి తీసుకోవచ్చు.

ప్రచురణల ప్రపంచం ఎక్కువగా ఎదురుచూసే కార్యక్రమాల్లో న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్ ఒకటి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రచురణ సంస్థల భాగస్వామ్యాన్ని ఇది రాబడుతుంది. సందర్శకులు తమకు ఇష్టమైన పుస్తకాలను కొనుక్కోవడంతో పాటు, ఆథర్స్ కనెక్ట్, యువ కార్నర్, చైల్డ్ ఆథర్స్ కార్నర్ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఇక్కడ నిర్వహిస్తారు.

ప్రగతి మైదాన్ 5వ నంబర్ గదిలోని 171-186 వరకు ఉన్న స్టాళ్లలో తన పుస్తకాలు ఉ జర్నల్‌లను పబ్లికేషన్స్ డివిజన్ ప్రదర్శిస్తోంది.

# హైదరాబాద్‌లో లిథువేనియా కాన్సులేట్ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 27: ఐరోపా దేశమైన లిథువేనియా హైదరాబాద్‌లో కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ప్రథమ గౌరవ కాన్సులేట్‌గా దివి ల్యాబ్స్ సీఈవో కిరణ్ సశ్చంద్ర దివి నియమితులయ్యారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కాన్సులేట్ కార్యాలయాలున్నాయి. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో రాయబార కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా హైదరాబాద్‌లో కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు లిథువేనియా రాయబార కార్యాలయం వెల్లడించింది. హైదరాబాద్ గచ్చిబౌలిలో ఆదివారం ఏర్పాటు చేసిన కాన్సులేట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి లిథువేనియా ఆర్థిక ఇన్నోవేషన్ వైస్ మినిస్టర్ కరోలిస్ జమైటిస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యాలయం ఏర్పాటు వల్ల తెలుగు రాష్ట్రాల్లో లిథువేనియన్ సంస్కృతి సంప్రదాయాలపై ఇక్కడి ప్రజల్లో అవగాహన కల్పించడానికి వీలవుతుందన్నారు.

# మా కుటుంబాన్ని ఆదుకోండి -నా భర్తను ఇండియాకు రప్పించండి



నిజామాబాద్, ఫిబ్రవరి 27: కల్లబొల్లి మాటలు చెప్పి ఎక్కువ జీతం ఇప్పిస్తామంటూ నా భర్తకు ఆశ చూపి మోసం చేసిన గల్ఫ్ ఏజెంట్ పై చర్యలు తీసుకొని నా భర్తను నా ఇండి యాకు రప్పించి మా కుటుం బాన్ని ఆదుకోవాలని గల్ఫ్ బాధితురాలు సదరపల్లి సవిత కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో మొరపెట్టు కున్నారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులు తరలివచ్చారు. ప్రజావాణిలో కలెక్టర్ తో తమ గోడును వెళ్లబుచ్చు కున్నారు. బాధితురాలు సవిత ముగ్గురు చిన్నారులు మాడాడీ ని మా ఇంటికి వచ్చేలా చూడండి అని వేడుకుంటున్న తీరును చూసి పలువురిని కంటతడి పెట్టించిం ది.

ఈ సందర్భంగా గల్ బాధితురాలు మాట్లాడుతూ నగరంలోని వినాయక్ నగర్లో గల హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటామని తెలిపారు. సాయికుమార్ అనే నా భర్తకు సౌదీలో పెట్రోల్ మెకానిక్ విభాగంలో అధిక వేతనంతో కూడిన ఉద్యోగం ఇప్పిస్తా నంటూ గల్ఫ్ ఏజెంట్ అయిన డికం పల్లి పోశెట్టి అతని కుమారుడు దీపక్ లక్ష రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. నా భర్తను సౌదీకి తీసుకెళ్లిన తర్వాత అక్కడ లేబర్ పని చేస్తున్నారని ఆరోపించారు.

అక్కడ ఆ పని చేయ లేక నా భర్త సాయికు మార్ తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని వాపోయారు. కనీసం అక్కడ నా భర్త కు తిండి కూడా పెట్టడం లేదని పేర్కొన్నారు.

ఒక పని చెప్పి ఇంకో పని చేయించడం ఏమిటని గల్ఫ్ ఏజెంట్ నీ ప్రశ్నించారు. నా భర్తను సౌదీ నుంచి ఇండియాకు రప్పించాలని గల్ఫ్ ఏజెంట్ అడిగితే పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని మా పరిస్థితి ఏమిటని కన్నీటి పర్యంతమయింది. దయచేసి విచారణ చేపట్టి నా భర్తను మా ఇంటికి వచ్చేలా చర్యలు తీసుకొని మా కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం సాగుతున్న ప్రయత్నాలకు ఎంఎస్ఎంఈ రంగం సహకారం అందించాలి- కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం సాగుతున్న ప్రయత్నాలకు ఎంఎస్ఎంఈ రంగం సహకారం అందించాలని కేంద్ర ఓడరేవులు, నౌకా రవాణా , జలమార్గాలు , ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ కోరతారు. ఈ రోజు అస్సాంలోని దిబ్రూగఢ్ లోని దులిఅజన్ లో ఎంఎస్ఎంఈ రంగం కోసం నిర్వహించిన ఉద్యామ్ 2023 కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ గా అభివృద్ధి చేయడానికి జరుగుతున్న ప్రయత్నాల్లో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగం పోషించగల కీలక పాత్ర ను మంత్రి వివరించారు. ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడం, ఎంఎస్ఎంఈ రంగం ఉత్పత్తి చేసే ఉత్పత్తుల ప్రదర్శన, ఎంఎస్ఎంఈ రంగం భవిష్యత్తులో నూతన ప్రాజెక్టులు చేపట్టేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ఈ కార్యక్రమంలో కీలక చర్చ జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ సోనోవాల్ మాట్లాడుతూ ఆత్మనిర్భర్ గా మారాలన్న లక్ష్యాన్ని భారతదేశం చేరుకోవడానికి ఎంఎస్ఎంఈ రంగం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి ఆత్మ నిర్భర్ భారత్ గా మారాలి అని భారతదేశం లక్ష్యంగా నిర్ణయించుకున్నదని శ్రీ సోనోవాల్ చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి, ప్రజా సంక్షేమానికి ఎంఎస్ఎంఈ రంగం పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. . అమృత్ కాల ముగింపులో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగాలి అని చేస్తున్న ప్రయత్నాలు సఫలం అయ్యేలా చూసేందుకు ఎంఎస్ఎంఈ రంగం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

దేశంలో ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి ఉద్యమ్ కార్యక్రమం సహకరిస్తుందని శ్రీ సోనోవాల్ అన్నారు. వర్ధమాన సంస్థలు అభివృద్ధి సాధించడానికి ఎంఎస్ఎంఈ రంగం అనేక అవకాశాలు అందిస్తుందని ఆయన అన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించడానికి అత్యుత్తమ పరిజ్ఞానం, అత్యుత్తమ విధానాలు అమలులోకి రావాలని శ్రీ సోనోవాల్ అన్నారు.ఎంఎస్ఎంఈ రంగం వృద్ధి పథంలో పయనించడానికి ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ పునాది వేసిందన్నారు. రూ.9000 కోట్ల విలువైన పునరుద్ధరించిన క్రెడిట్ గ్యారెంటీ పథకం ఎంఎస్ఎంఈ రంగం పూర్వ వైభవాన్ని సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. . దేశంలో ఎంఎస్ఎంఈ సంస్థలు వ్యాపారం సులభతరంగా సాగేలా చూసేందుకు విధాన సవరణలు చేశామని చెప్పారు.

# నూతన ఆర్థిక విధానాలను మరింత వేగంగా అమలు

**-ప్రభుత్వ రంగ కంపెనీలను ప్రైవేటుకు ధారా దత్తం**

**-సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 27: బిజెపి ప్రమాదం ముంచుకొస్తోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నూతన ఆర్థిక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగ కంపెనీలను ప్రైవేటుకు ధారా దత్తం చేస్తుందని ధ్వజమెత్తారు. బిజెపి వ్యతిరేక శక్తుల సమీకరణే లక్ష్యంగా పార్టీ ముందుకెళ్తోంది అన్నారు. రాజకీయ వైఖరీ రీత్యానే బీఆర్ఎస్ తో మైత్రి అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ (ఎం) జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చి 17వ తేదీ నుంచి ప్రజా గర్జన యాత్రలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడు బృందాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమయ్యే ఈ జాతాను విజయవంతం చేయాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 21వ తేదీన ఏన్కూరులో జిల్లాలోకి ప్రవేశించే యాత్ర 25వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. స్థానిక మంచి కంటి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తనతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, సాగర్ జాన్ వెస్లీ సారథ్యం వహిస్తారని వివరించారు. కార్పొరేట్ తొత్తుగా మారిన బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. మార్చి 17న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారథ్యంలో హనుమకొండలో ప్రారంభమయ్యే యాత్రను జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని చెప్పారు. ఆదిలాబాద్, నాగర్ కర్నూల్ నుంచి మరో రెండు బృందాలు యాత్రలు నిర్వహిస్తాయన్నారు. మార్చి 30వ తేదీ నాటికి హైదరాబాదులోని తుర్కయంజాల్ ప్రాంతానికి చేరుకుంటాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడమే యాత్రల ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. బిజెపి పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది అన్నారు. కార్పొరేట్లకు తొత్తుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఏటేటా దిగజారుతుందన్నారు. మరోవైపు మోడీ స్నేహితుడు అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో మూడో స్థానానికి ఎగబాకాడని తెలిపారు. అక్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం అందించిన సహకారంతోనే అదానీ ఆ స్థాయికి ఎదిగాడని హిండెన్ బర్గ్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. ఈ నివేదికతో అదానీకి చెందిన రూ.12 లక్షల కోట్లు ఆవిరయ్యాయని తెలిపారు. మోడీ సహకారంతో గణనీయంగా పెరిగిన అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను చూపి రూ. లక్షల కోట్ల రుణాలు సేకరించారని వివరించారు. ఒక్క ఎల్ఐసి నుంచే రూ.80వేల కోట్ల రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. హిండెన్ బర్గ్ నివేదికతో ప్రపంచ కుబేరుల జాబితాలో అదానీ మూడు నుంచి 30వ స్థానానికి దిగజారినట్లు చెప్పారు. బిజెపి వ్యతిరేక పక్షాలను బెదిరించేందుకే ఈడిని వాడుకుంటుందని, సుప్రీం జోక్యం చేసు కోపోయి ఉంటే... అదాని అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు బిజెపి అంగీకరించేది కాదన్నారు.

మరోవైపు గ్యాస్, ఎరువుల సబ్సిడీ, ఉపాధి నిధుల్లో కేంద్రం కోత పెడుతుందన్నారు. ఆర్యులే భారతీయ హిందువులుగా చరిత్ర వక్రీకరణకు బిజెపి పూనుకుంటుందన్నారు. ఉత్తరాదిలో వస్తున్న వ్యతిరేకతను దక్షిణాదిలో పూడ్చుకోవాలని బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి భాగ్యలక్ష్మి ఆలయం మీద ఉన్న ప్రేమ, సచివాలయం గోపురాలు కూల్చడం పై ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యలపై లేదన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థను పునఃస్థాపించటమే బీజేపీ ధ్యేయమన్నారు. బిజెపి వ్యతిరేక శక్తుల నమీకరణ జాతీయ కమిటీ నిర్ణయంగా పేర్కొన్నారు.

మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ నెగ్గకపోయి ఉంటే.. అసంతృప్త నేతలు బిజెపి దారి పట్టే వారని అన్నారు. అందుకే ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు బిజెపికి మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. రాజకీయ వైఖరి రీత్యా బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చామన్నారు. ఈసారి తెలంగాణ శాసనసభలో సిపిఎం అడుగుపెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కర్తవ్యాలను పార్టీ సభ్యులకు ఉద్బోధించారు.

# సమ్మిళిత అభివృద్ధి కోసం ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పథకాలపై అవగాహన




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ జాతీయ పశుసంవర్ధక మిషన్ (ఎన్ ఎల్ ఎం), రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకాల గురించి వివరించారు.

దాణా, పశుగ్రాసం అభివృద్ధితో సహా గ్రామీణ కోళ్లు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకంలో వ్యవస్థాపకత అభివృద్ధి,జాతి మెరుగుదల ప్రాముఖ్యతను ఎ హెచ్ డి కార్యదర్శి నొక్కి చెప్పారు.

సుస్థిరమైన లాభదాయకమైన రీతిలో పశు ఉత్పాదకతను పెంపొందించడమే డిపార్ట్ మెంట్ ప్రధాన దార్శనికత.

అవగాహన కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ల నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్న సుమారు 2 లక్షల మంది రైతులుఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ఆకాంక్షాత్మక జిల్లాల్లో 4000 గ్రామస్థాయి శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల నెట్ వర్క్ ద్వారా తమ శాఖకు చెందిన ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఇతర లబ్దిదారుల ఆధారిత పథకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాల, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ వరుసగా 22.02.2023 23.02.2023 న ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు.

ఈ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు స్కీమ్ పోర్టల్ లలో సి ఎస్ సి ద్వారా ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియజేశారు. కామన్ సర్వీస్ సెంటర్ల నుంచి వర్చువల్ విధానంలో సుమారు 2 లక్షల మంది రైతులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా శిబిరాల ద్వారా అనుసంధానమైన రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ, జాతీయ పశుసంవర్ధక మిషన్ , రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకాలు ఇప్పుడు బ్రీడర్ ఫామ్ వ్యవస్థాపకులు, పశుగ్రాస పారిశ్రామికవేత్తల భాగాన్ని కలిగిఉన్నాయని చెప్పారు. జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ ఎల్ ఎం) గ్రామీణ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను సృష్టించడంలో సహాయం చేస్తుంది. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా పశువులు, పాడిపరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకలు, పందుల పెంపకం, మేత, పశుగ్రాసం రంగంలో నిరుద్యోగ యువత, పశువుల పెంపకందారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాలను కల్పించడంలో సహాయం చేస్తుంది.
.

పశుసంవర్ధక, పాడిపరిశ్రమ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ రైతులతో ముఖాముఖి సందర్భంగా, ఈ పథకాలు గ్రామీణ కోళ్లు, గొర్రెలు, మేకలు,

పందుల పెంపకం అభివృద్ధితో పాటు దాణా, పశుగ్రాసం అభివృద్ధిపై దృష్టి పెడతాయని చెప్పారు. పౌల్ట్రీ ఉత్పాదకత, పాలు , మాంసం ఉత్పత్తిని పెంచడానికి, పోషకాహార భద్రత, ఉపాధి కల్పన, దేశానికి ఆర్థిక శ్రేయస్సును సాధించడానికి ప్రభుత్వం వివిధ పథకాలు / కార్యక్రమాలను అమలు చేస్తోంది. సుస్థిరమైన ,లాభదాయకమైన రీతిలో పశుసంపద ఉత్పాదకతను పెంపొందించడంలో ఈ రంగం పై డిపార్ట్ మెంట్ విస్తృత దార్శనికత, సంబంధం కలిగి ఉంటుంది. పథకాల ప్రభావం, విజయాన్ని ప్రెజెంటేషన్ లు, వీడియోల సాయంతో వివరించారు.

## ట్రైఫెడ్ యొక్క ట్రైబ్స్ ఇండియా స్టోర్ ఉత్పత్తులను

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) మరియు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ)తో ట్యాగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:వాణిజ్య శాఖ (డీఓసీ), పరిశ్రమ మరియు వాణిజ్య శాఖ పరిధిలోని అంతర్గత వాణిజ్యం ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) కార్యక్రమం ద్వారా సంపూర్ణ సామాజిక-ఆర్థికతను ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయిలో సంపూర్ణ స్థిరమైన ఉపాధిని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని ప్రతి జిల్లా నుండి ఒక ఉత్పత్తిని ఎంచుకుని, బ్రాండ్ చేసి, ప్రచారం చేయాలనేది ఈ కార్యక్రమం ఆలోచన. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ దిశగా ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా మరియు భారతదేశం యొక్క ప్రస్తుత జీ20 ప్రెసిడెన్సీతో, డీపీఐఐటీ, భారత ప్రభుత్వం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. కేంద్ర వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్, ఓడీఓపీ కేటలాగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి సంస్థ ఈ కార్యక్రమానికి సహకరించాలని అభ్యర్థించారు. ఇది దేశంలోని ప్రతి జిల్లా నుండి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఈ దృక్పథాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఓడీఓపీ 16-27 ఫిబ్రవరి, 2023 నుండి న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో ట్రైబల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ట్రైఫెడ్) నిర్వహిస్తున్న ఆది మహోత్సవ్‌లో ట్రైబ్స్ ఇండియా స్టోర్‌లో ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న గిరిజన ఉత్పత్తులను మ్యాప్ చేసి ట్యాగ్ చేసింది. ఓడీఓపీ మరియు జీఐ లీ ట్రైఫెడ్ ఉత్పత్తులను ఆది మహోత్సవ్ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీపీఐఐటీ డైరెక్టర్ శ్రీమతి సుప్రియా దేవస్థలి ఓడీఓపీ మరియు జీఐ లీ ట్రైఫెడ్ లాంచ్‌లో ప్రత్యేక ప్రసంగం చేశారు. దేశవ్యాప్తంగా ప్రదర్శించబడుతున్న విభిన్న ఉత్పత్తుల సేకరణను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఓడీఓపీ పరిధిలోకి వచ్చే గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ట్రైఫెడ్ సంస్థతో ఈ సహకారం ఒక మైలురాయి దశ అని, మరియు దేశంలోని 100 కంటే ఎక్కువ ట్రైబ్స్ ఇండియా స్టోర్‌లు స్థానికంగా మరియు ప్రపంచానికి ఈ విధానం గురించి ఉత్పత్తుల గురించి వినిపించేందుకు చేపట్టిన ఉద్యమంలో పాల్గొంటాయని ఆమె ప్రధానంగా తెలియజేశారు.

ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాకారం చేయడంలో ఆది మహోత్సవ్ వంటి వేదికలు చాలా కీలకమని, ట్రైఫెడ్తో కలిసి ఓడీఓపీ చేపడుతున్న కార్యక్రమాలకు ఇది మరింత విలువను జోడిస్తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే గిరిజన ఉత్పత్తుల యొక్క విభిన్న సేకరణ ట్రైఫెడ్ యొక్క ట్రైబ్స్ ఇండియా రిటైల్ స్టోర్‌లో అందుబాటులో ఉంది.హిమాచల్ ప్రదేశ్‌లోని కులు నుండి కులు శాలువలు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ నుండి డార్జిలింగ్ టీ, రాజస్థాన్‌లోని జైపూర్ నుండి బ్లూ పాటరీ, కర్ణాటకలోని బీదర్ నుండి బిద్రివేర్, ఒడిశా రాష్ట్రం పూరి, నుండి పట్టచిత్ర పెయింటింగ్, మధ్యప్రదేశ్‌లోని ధార్ నుండి బాగ్ ప్రింట్లు, కేరళలోని వాయనాడ్ నుండి కాఫీ, కొండగావ్, ఛత్తీస్‌గఢ్ నుండి బస్తర్ క్రాఫ్ట్ ఉ ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ నుండి రైస్-జీరాఫూల్లతో సహా అనేక రకాల ఉత్పత్తుల కోసం ఓడీఓపీ మరియు జీఐ ట్యాగింగ్ జరిగింది. ట్యాగింగ్ భారతదేశంలోని వివిధ జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్పత్తుల మూలాల గురించి అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఓడీఓపీ కింద ఉన్న ఉత్పత్తులను ఎక్కువగా వ్యాప్తి ఉన్న ఇతర దుకాణాలు మరియు ఎంపోరియమ్‌లను నిమగ్నం చేయడం, కళాకారులు మరియు వీవర్ క్లస్టర్‌ల మనోధైర్యాన్ని పెంపొందించడం ద్వారా ఈ ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఓడీఓపీ యోచిస్తోంది.

# ప్రయాణికులకు తప్పనున్న కష్టాలు.. విజయవాడ-షిర్డీ విమాన సర్వీసులు

అమరావతి, ఫిబ్రవరి 27:విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి షిర్డీకి మార్చి 26వ తేదీ నుంచి విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ సర్వీసులను నడిపేందుకు ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థ ముందుకు వచ్చింది. అలాగే ప్రయాణ షెడ్యూల్‌ను కూడా ఇండిగో ప్రకటించింది. 72 మంది ప్రయాణికుల సామర్థ్యం గల ఏటీఆర్ 72-600 విమానం రోజూ మధ్యాహ్నం 12.25 గంటలకు గన్నవరంలో బయలుదేరి మూడు గంటలకు షిర్డీ చేరుకుంటుంది. అలాగే షిర్డీ నుంచి మరో విమానం మధ్యాహ్నం 2.20 గంటలకు బయలుదేరి సాయంత్రం 4.35 గంటలకు గన్నవరం చేరుతుందని ఇండిగో ఎయిర్‌లైన్స్ వర్గాలు తెలిపాయి.

విజయవాడ నుంచి షిర్డీకి ప్రారంభ టిక్కెట్ ధర రూ.4,246గా, షిర్డీ నుంచి ఇక్కడికి రూ.4,639గా నిర్ణయించారు. ఇప్పటివరకు షిర్డీ వెళ్లేందుకు రైలు, రోడ్డు మార్గాల ద్వారా గంటల తరబడి ప్రయాణించే వారికి ఈ విమాన సర్వీస్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. విజయవాడ నుంచి షిర్డీకి సుమారు 2.50 గంటల్లోనే చేరుకోవచ్చని విమానాశ్రయ అధికారులు పేర్కొంటున్నారు.

# ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ.. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులు



హైదరాబాద్, ఫిబ్రవరి 27:హైదరాబాద్ నగర నడిబొడ్డున నిర్మిస్తున్న 125 అడుగుల ఎత్తుగల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏప్రిల్‌లో అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రారంభిస్తామని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. మార్చి చివరి నాటికి నిర్మాణం పనులు పూర్తి అవుతాయని ఆయన చెప్పారు. ట్యాంక్ బండ్ సమీపంలో 11.5 ఎకరాల్లో నిర్మితమవుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను మంత్రి ఆదివారం నాడు పరిశీలించారు. ఇప్పటికే అంబేద్కర్ విగ్రహంకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

విగ్రహం చుట్టూ ఎలివేషన్, స్మృతివనం, సెంట్రల్ లైబ్రరీ, ఫౌంటెయిన్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. విగ్రహం అడుగుభాగంలో పార్లమెంట్ తరహా నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం కింద భాగంలో అంబేద్కర్ ఫోటో గ్యాలరీతోపాటు ఆయన గొప్పతనం, జీవితచరిత్రను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 125 అడుగుల ఎత్తు 45.5 అడుగుల వెడల్పులో విగ్రహం ఉంటుందన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పనులు త్వరతగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని మాటల్లో కాదు చేతల్లో తమ ప్రభుత్వం చూపుతోందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు చేరువ అయ్యేందుకు టీడీపీ వ్యూహాలు.. టీడీపీ వెబ్ రేడియో ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి, ఫిబ్రవరి 27: రాష్ట్రంలో అధికార పీఠంపై కన్నేసిన తెలుగుదేశం పార్టీ, దాన్ని దక్కించుకునేందుకు శత విధాలా ప్రయత్నాలు చేస్తోంది. రోజుకొక వినూత్న అంశంతో ప్రజలకు చేరవయ్యేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. టీడీపీ అధినేత చంద్రబాబు తన రాజకీయ అనుభవాన్ని, తన వదునైన వ్యూహాలను ఒక్కొక్కటిగా అమలుచేసే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా సాంకేతికత వినియోగంలో దిట్టగా పేరుగాంచిన చంద్రబాబు, దాని సహాయంతోనే ప్రజలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వినియోగిస్తున్న సాంకేతికతలో మరిన్ని మార్పులు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి దానికి రాష్ట్రస్థాయిలో ఇంఛార్జ్‌లను నియమించడమే కాకుండా ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సోషల్ మీడియాను వినియోగించుకోవడం తప్పనిసరిగా వినియోగించేలా ఏర్పాట్లు చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సెల్‌ఫోన్ వినియోగం భారీగా పెరగడం, ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్లు ఉంటున్న పరిస్థితులను టీడీపీ తనకు అనువుగా మలుచుకుంది. పార్టీ కార్యక్రమాలన్నీ లైవ్‌లో సెల్‌ఫోన్లలో వీక్షించే దిశగా ఏర్పాట్లు చేసింది. ఇంకోవైపు ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సప్ యాప్‌లను విరివిగా వినియోగించుకుంటూ పార్టీ శ్రేణులకు కార్యక్రమాలను చేరువ చేసింది. అయితే ఇవన్నీ సాధారణ ప్రజానీకానికి పూర్తిస్థాయిలో చేరడం లేదని భావించిన చంద్రబాబు, ఇప్పుడు మరో కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్ తరహాలో తన సందేశాలు, పార్టీ ముఖ్య నేతల ప్రసంగాలను ప్రజలకు రేడియో ద్వారా చేరువ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికోసం ప్రత్యేకమైన వెబ్ రేడియోను డిజైన్ చేయాలని నిర్ణయం తీసుకున్న ఆయన దాన్ని సాధ్యమైనంత త్వరలో రూపొందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎఫ్ఎం రేడియో తరహాలో టీడీపీ వాయిస్ రేడియోను తీసుకురావాలని యోచించినా ఆ తర్వాత వివిధ సాంకేతిక కారణాలు, సిగ్నల్ లోపాలను దృష్టిలో పెట్టుకుని ఆ నిర్ణయాన్ని పక్కు పెట్టారు.

అయితే తాజాగా వెబ్ రేడియో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న చంద్రబాబు దాని డిజైనింగ్‌పై దృష్టి సారించారు. పార్టీకి సంబంధించిన నేతలు సాంకేతిక నిపుణులతో చర్చలు సాగిస్తున్నారు. దీనికోసం కావాల్సిన ఫ్రీక్వెన్సీ అనుమతులు, ఇతర అంశాలను పార్టీ సాంకేతిక విభాగం పరిశీలిస్తోంది. వెబ్ రేడియో ఏర్పాటుకు చకచకా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో గతంలోనే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వివిధ సంఘటనలను ప్రజల మదిలో నిలిచిపోయేలా వాటికి సంబంధించిన వీడియోలను అస్త్రాల రూపంలో సంధించాలని గతంలోనే నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఈ అస్త్రాలను కూడా తెదేపా సిద్ధం చేస్తోంది. నియోజకవర్గాలు, మండలాలు, పట్టణాల్లో పార్టీ ఆధ్వర్యంలో ఈ వీడియోల ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. ఇంకోవైపు వెబ్ రేడియోను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు శరవేగంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి ఘటన అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లడం ఇదే సమయంలో చనేతల స్పందన, జరుగుతున్న పరిణామాలు ఈ రేడియో కార్యక్రమాల ద్వారా వివరించే ప్రయత్నం తెలుగుదేశం పార్టీ చేస్తోంది.

# టెన్నిస్ కోర్టుల మిగులు పనులు వారంలోగా పూర్తిచేయాలి:కలెక్టర్



ఖమ్మం, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): సర్దార్ పటేల్ స్టేడియంలో చేపడుతున్న టెన్నిస్ కోర్టుల మిగులు పనులు వారంలోగా పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.సోమవారం కలెక్టర్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న నూతన టెన్నిస్ కోర్టుల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.93 లక్షల వ్యయంతో చేపట్టిన పనుల్లో,3 సింథటిక్ టెన్నిస్ కోర్టుల ఏర్పాటు పనులు పూర్తయినట్లు, గ్యాలరీ, ఇతర సౌకర్యాలకల్పన పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో టెన్నిస్ కోర్టుల నిర్మాణం చేసినట్లు ఆయన అన్నారు.క్రీడా కారులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం.. నిరంజన్ రెడ్డి

వనపర్తి, పెద్దమందడి, ఫిబ్రవరి 27: సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గోపాల్ పేట మండలం పరిధిలోని పొలికెపాడ్ ఆముదాల కుంట తండాకు చెందిన శ్రీను చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో సోమవారం లబ్ధిదారునికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఎల్ఓసీ కోసం కృషి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ? అనారోగ్యానికి గురై ఖర్చులు, వైద్యానికి అయిన ఆసుపత్రి బిల్లులు చెల్లిస్తే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అమౌంట్ మంజూరు చేస్తామన్నారు.

# కరీంనగర్ కలెక్టర్‌కు యూనిసెఫ్ ప్రశంస

కరీంనగర్, ఫిబ్రవరి 27:కరీంనగర్ జిల్లాలో మాతా శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ, (నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత) , అనేమియా ముక్త్ కరీంనగర్ కార్యక్రమాలను వినూత్న రీతిలో నిర్వహిస్తు, ఇటీవలనే కరీం నగర్ ఓడిఎఫ్ ప్లస్ లో , జాతీయ స్థాయిలో 5స్టార్ రేటింగ్ సాధించిన సందర్భంగా యూనిసెఫ్ జిల్లా కలెక్టర్ ఆర్. వి కర్ణన్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రశంసించారు. కరీంనగర్ జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కి యూనిసెఫ్ 2016 నుండి సహకారం అందిస్తూ వస్తుంది. పల్లె ప్రగతి స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్ జిల్లా స్వచ్ఛత లో జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, యూనిసెఫ్ కూడా తమ వంతు సహకారం అందిస్తూ, ఈ అవకాశాన్ని కల్పించడం జిల్లాకు గర్వకారణం అని జిల్లా కలెక్టర్ కర్ణన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సోమవారం హైదరాబాద్ యూనిసెఫ్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ కు చెందిన పలువురు యూనిసెఫ్ భాగస్వాముల సమక్షంలో యూనిసెఫ్ ప్రధాన కార్యాలయం నుండి భారత దేశం ప్రతినిధి శ్రీమతి సైంతియా ఎంసీకాఫీరే హైదరాబాద్ చీఫ్, మిస్ మెయిటల్ రూసడియా WASH చైర్మన్ శ్రీనివాసరావు, చియాఉ ఆఫీసర్ వెంకటేష్ తదితరులు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అనీమియా ముక్త్ కరీంనగర్ కార్యక్రమంను పగడ్బందీగా అమలు చేస్తూ చాంపి యన్ గా పని చేస్తున్నారని కొనియా డుతూ ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, ప్రత్యేకించి కరీంనగర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలవుతున్న దళిత బంధు, అనిమియా ముక్త్ కరీంనగర్, పోషణ అభియాన్, మన ఊరు మన బడి ఆరోగ్య- మహిళా సంక్షేమం- గ్రామీ ణాభివృద్ధి- పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో చేస్తున్న కృషి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెసెం టేషన్ ద్వారా వివరించారు. ఈ సం దర్భంగా కరీంనగర్ జిల్లాలో యూని సెఫ్ , స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ చేస్తున్న కార్యక్రమాల బుక్ లెట్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ వెంట కరీంనగర్ జిల్లా యూనిసెఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి , క్లస్టర్ ఫెసిలిటేటర్ రవీందర్ పాల్గొన్నారు..

# కంటి వెలుగు శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## –మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్ లో



సోమవారం కంటి వెలుగు శిభిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ తో కలిసి ప్రారంభించారు.

ఇందులో మెడికల్ ఆఫీసర్ డా రవళి, కంటి డా వినయ్ జనపాలలు ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి కళ్ళ అద్దాలు, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ వార్డులో ఐదు రోజుల పాటు శిభిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

## – జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమంను వేదికగా అధికారులకు భావించాలని అన్నారు.

ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఇందులో రెవెన్యూ 10, సర్వే 1, డీపీవో 3, ఎంసీ, ఎస్ఆర్సీఎల్ 4, ఎంపిడివో, తంగళ్ళపల్లి 1, ఎల్డీఎం 1, ఎంప్లాయ్మెంట్ 1, డీసీహెచ్ఎస్ 1, ఎంసీ, వీఎండీ 3 లతో కలిపి మొత్తం 25 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జి డిఆర్ఓ టి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# తుర్కకాశి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## –ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం తుర్క కాశి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రహారంలో దాదాపు 80 కుటుంబాలు నివసిస్తున్నాయని, దాదాపు 200 ఓట్లు ఉన్న నిరుపేద కార్మికులు 80 సంవత్సరాలుగా నివసిస్తున్నారని, వారికి సరైన రేషన్ కార్డులు లేకఅవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొంతమందికి పట్టాలు ఇచ్చి మరి కొంతమందికి ఇవ్వలేదన్నారు. దుర్గ కాశి వాళ్లు ఇక్కడ బండ కొట్టుకుంటూ జీవన ఉపాధి సాగిస్తున్నారని, వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని, లేని వాళ్లకు ఇంటి స్థలం ఇస్తామన్న వాగ్దానం ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. ప్రతి నిరుపేద కార్మిక కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, డబల్ బెడ్రూం ఇల్లులేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇవ్వాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలు విచ్చలవిడిగా పెంచుతూ కార్మికుల కుటుంబాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు.

తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని ఇప్పటివరకు ఇచ్చిన పాపాన పోలేదని, ఇకమీదనైనా తెల్ల రేషన్ కార్డులు ఇచ్చి నిత్యవసర సరుకులు ఇవ్వాలని అన్నారు. దీనిపై ఏఐటిసి డిస్ట్రిక్ జనరల్ సెక్రెటరీ మాట్లాడడం జరుగుతుందన్నారు. ప్రతి కార్మికులకు ఐదు లక్షల రూపాయలు, ఇంటి స్థలం ఉన్న వారికి లోన్ ఇవ్వాలని, పక్కా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని డిమాండ్ చేశారు.

# ప్రీతి మృతికి సంతాపం తెలిపిన టీడీపీ కన్వీనర్:కూరపాటి

ఖమ్మం, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ కూరపాటి వెంకటేశ్వర్లు,వైద్య విద్యార్థిని ప్రీతి మృతిపై స్పందిస్తూ వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ కె.యం.సిలో జూనియర్ విద్యార్థిని ప్రీతిపై సీనియర్ విద్యార్థి మహమ్మద్ సైఫ్ ర్యాగింగ్ పాల్పడి చిత్రహింసలకు గురి చేయడంతో ఆత్మహత్య యత్నం చేయగా చికిత్స పొందుతూ డాక్టర్ ధరావత్ ప్రీతి మృతి చెందడం జరిగింది. ఆమె మరణం చాలా బాధాకరం, ఆమె ఆత్మకు శాంతి కలగాలని,ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, అశ్రునివాళులు అర్పిస్తూ ప్రీతి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి కుటుంబానికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు.




శ్యామ్ స్టీల్ బ్రాండ్ అంబాసిడర్ గా విజయ్ దేవరకొండప్రైమరీ టియంటి బార్ ల ఉత్పత్తిదారులు అయిన ప్రముఖ కంపెనీ శ్యామ్ స్టీల్, తెలుగు రాష్ట్రాలలో విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ ను తమ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్న సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో విజయ్ దేవరకొండతో పాటు శ్యామ్ స్టీల్ కు చెందిన మేఘా బెరివాల మరియు సర్వేశ్ బెరివాల.

# తెలంగాణాలో పత్తిపంట దిగుబడిని 30?40% పెంచేందుకు తెలంగాణాలో ప్రవేశించిన హెచ్డీపీఎస్

హైదరాబాద్, ఫిబ్రవరి 27: భారతదేశంలో తగ్గుతున్న పత్తిపంట దిగుబడి సవాల్కు తగిన పరిష్కారాన్ని త్వరలోనే తెలంగాణా అందించనుంది. హై డెన్సిటీ ప్లాటింగ్ సిస్టమ్ (హెచ్డీపీఎస్) అంటూ నూతన విధానంలో చేసిన పత్తి దిగుబడి ప్రయోగంలో ప్రోత్సాహకరమైన ఫలితాలు లభించాయి. ఇది పత్తి ఉత్పత్తి పరంగా ఇండియా నాయకత్వ స్థానానికి భరోసా అందించగలదు. ఓ అంచనా ప్రకారం, హెచ్డీపీఎస్తో ఇండియా తమ ఉత్పత్తిని 30?40% పెంచుకోగలదు. ప్రస్తుతం ఓ హెక్టార్కు 450 కేజీల పత్తి దిగుబడి వస్తుంటే, నూతన విధానంలో 750 కేజీలు పండించవచ్చు. భారతదేశంలో పంట దిగుబడి తక్కువగా ఉన్న ప్రాంతాలలో హెచ్డీపీఎస్ విధానం ఉపయుక్తంగా ఉంటుంది. భారత దేశంలో అగ్రగామి విత్తన కంపెనీ మరియు హెచ్డీపీఎస్ లో సుప్రసిద్ధమైన రాశి సీడ్స్ , తెలంగాణా ప్రభుత్వం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజెటీఎస్ఏయు), రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి పనిచేస్తూ పత్తిపంట దిగుబడి పెంచేందుకు కృషి చేస్తుంది. దీనితో పాటుగా పత్తి పంట సాగు కోసం హైబ్రిడ్స్నూ అభివృద్ధి చేసింది.“రైతులకు లాభదాయకతను పెంచడంతో పాటుగా భారతదేశపు పంట దిగుబడిని పత్తి పంటలో హెచ్డీపీఎస్ ను జొప్పించడం ద్వారా పెంపొందించడానికి రాశీ మ్యాక్స్ ప్రాజెక్ట్ ప్రారంభించాము” అని డాక్టర్ రామసామి ఎం, ఛైర్మన్ ?రాశీ సీడ్స్ అన్నారు. ‘‘సంప్రదాయ పద్ధతిలో ఎకరాకు 8000 ప్లాంట్స్ మాత్రమే ఉంటే , హెచ్డీపీఎస్తో నాలుగు రెట్లు పెరిగి 26వేల మొక్కలకు చేరుతుంది. తమ లక్ష్యమెప్పుడూ కూడా రైతుల ఆదాయం మెరుగుపరచడమే. దానికి తగినట్లుగానే తమ వంగడాలలో మార్పులు చేస్తుంటాము” అని రాశీ సీడ్స్ మార్కెటింగ్ హెడ్, ఎన్ శరవణన్ అన్నారు. ‘‘తెలంగాణా ప్రభుత్వం వినూత్నమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు అయిన హెచ్డీపీఎస్ వంటి వాటిని రైతుల ప్రయోజనాల కోసం తీసుకువస్తుంది. నూతన సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను” అని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత జండగి, ఐఏఎస్ అన్నారు. “పత్తి పంట సాగులో హెచ్డీపీఎస్ స్వీకరణను ప్రోత్సహించాలి. గత సవాళ్ల నుంచి నేర్చుకోవడం ద్వారా రాబోయే సీజన్లకు సిద్ధం కావాలి” అని పీజేటీఎస్ఏయు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు అన్నారు.

# ఏపీ బీజేపీకి కీలక నేతలు గుడ్ బై.. టీడీపీ తీర్థం

అమరావతి ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఆంధ్రప్రదేశ్లో మరో ఏడాది మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు తమకు ఎక్కడైతే గెలుపు అవకాశాలున్నాయో..? ఏ పార్టీ అయితే తమకు టికెట్ ఇస్తుందో..? అని అనుకూల పరిస్థితులను వెతుక్కుంటున్నారు. ఈ క్రమంలో కొందరు నేతలు ఇప్పటికే ప్రతిపక్ష పార్టీల నుంచి అధికార పార్టీలోకి జంపింగ్లు చేస్తున్నారు. మరికొందరు ఏపీ బీజేపీకి కీలక నేతలు గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇటీవలే మాజీ మంత్రి, సీనియర్ నేత కన్నా లక్ష్మీ నారాయణ.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. ఇదే బాటలో మరికొందరు నేతలు టీడీపీ కండువా కప్పుకోబోతున్నారని వార్తలు వినిపిస్తుండగా.. తాజాగా ఓ మాజీ మంత్రి కూడా టీడీపీ వైపు చూస్తున్నారట. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవాలని ప్లాన్ చేసుకుంటున్నారట. అంతేకాదు ఇప్పటికే సొంత నియోజకవర్గంతో పాటు మరో కీలక నియోజకవర్గాన్ని ఆయన ఎంపిక చేసుకున్నారట. ఇంతకీ ఆ మాజీ మంత్రి ఎవరు..? ఎక్కడ్నుంచీ పోటీ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు..? అనే విషయాలు పరిశీలిస్తే..

ఆ మాజీ మంత్రి మరెవరో కాదండోయ్.. సీనియర్ నేత ఆదినారాయణరెడ్డి. ఈ పేరు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేకించి పరిచయం చేయనక్కర్లేదు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఈయన ఓ వెలుగు వెలిగారు. కాంగ్రెస్ పార్టీతో రాజకీయ అరంగేట్రం చేసిన ఆదినారాయణ రెడ్డి.. 2004, 2009 ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి వరకూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విధేయుడిగా ఉన్న ఆది.. వైసీపీ స్థాపన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. ఈ మూడు సార్లు కూడా ఆదినారాయణరెడ్డి గెలిచింది రామసుబ్బారెడ్డిపైనే 2014లో గెలిచిన తర్వాత వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పట్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టఫ్ ఉన్నప్పటికీ బీటెక్ రవిని గెలిపించుకుని జగన్ ఇలాఖాలో ఆది తన సత్తా ఏంటో చూపించారు. దీంతో జిల్లాలో టీడీపీ ప్రాబల్యం పెంచుకోవాలని భావించి కడప జిల్లాగా నేతగా ఉన్న ఆదినారాయణ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. అప్పుడిక ఆయన మరింత జోష్తో పనిచేసి పార్టీని బలోపేతం చేయడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారు. అయితే.. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాకుండా కడప జిల్లా ఎంపీగా పోటీచేసి ఘోర పరాజయం పాలయ్యారు. పైగా టీడీపీ అధికారంలోకి రాకపోవడం, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఆదినారాయణపై ఆరోపణలు రావడంతో సైకిల్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే అప్పటి వరకూ ఒంటికాలిపై లేచిన ఆది.. వైసీపీ అధికారంలోకి రావడంతో ఇబ్బందులు తప్పవని భావించి జాతీయ పార్టీ అయిన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారని అప్పట్లో అందరూ అనుకున్నారట. ఈయన ప్రత్యర్థి రామసుబ్బారెడ్డి కూడా టీడీపీకి టాటా చెప్పి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

సీనియర్ నేతగా ఉన్న ఆది బీజేపీలో చేరినప్పటికీ ఆయన్ను పట్టించుకునే నాథుడు లేరని మొదట్నుంచీ వార్తలు వస్తున్నాయి. పైగా రాయలసీమలో బీజేపీ ఏ మాత్రం బలోపేతం కాకపోవడంతో ఇక రానున్న ఎన్నికల్లో కమలం పార్టీ తరపున పోటీ చేయడమే కష్టమని భావించిన ఆయన.. సొంత గూటికి చేరాలని భావిస్తున్నారట. మార్చి నెల చివరికల్లా టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకోవాలని అనుచరులతో మాట్లాడుకుంటున్నారట. పార్టీలో చేరడం వరకూ ఓకే.. టికెట్ దక్కు తుందా లేదా అనేది సందేహమేనట. ఎందుకంటే.. ఆదినారాయణరెడ్డి అప్పట్లో టీడీపీకి గుడ్ బై చెప్పినా ఆయన సోదరుడు మాత్రం సైకిల్ పార్టీనే నమ్ముకుని ఉన్నారు. పైగా.. అన్న కుమారుడు భూపేష్ జమ్మలమ డుగు టీడీపీ ఇన్చార్జ్గా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేయాలని విస్తృతంగా జనాల్లో తిరుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ వచ్చే ఆశల్లేనట్లే. అందుకే అయితే జమ్మలమడుగు లేకుంటే మరొకటి అని ముందుగానే పొద్దుటూరు టికెట్ను అడగాలని భావిస్తున్నారట. ఈ విషయం టీడీపీ అధిష్టానం దృష్టికి కూడా చేరవేశారని తెలియవచ్చింది. అయితే.. కడప జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి, పొలిట్ బ్యూరో స్థానం కూడా ఇవ్వాలని ఆదినారాయణ అడుగు తున్నట్లు తెలుస్తోంది. పొద్దుటూరులో టీడీపీ టికెట్ కోసం చాలా రోజులు గానే సీనియర్ల మధ్య పెద్ద గొడవే జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈయన అక్కడికెళ్తే ఎలా ఉంటుందో ఏంటో మరి.

# తన సోదరి మృతిపై అనేక అనుమానాలున్నాయి

## –ప్రీతి సోదరి పూజ సంచలన వ్యాఖ్యలు

జనగామ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : కాకతీయ మెడికల్ కాలేజీకి చెందిన పీజీ మొదటి సంవత్సరం (అనస్థీషియా) విద్యార్థిని ధారావత్ ప్రీతి సోదరి పూజ సంచలన వ్యాఖ్యలు చేసింది. తన సోదరి మృతిపై అనేక అనుమానాలున్నాయని తెలిపింది. గిరిజన తెగకు చెందిందనే అందరూ కలిసి తన చెల్లిని ఒంటరి చేశారని పేర్కొంది. ఏకంగా అందరూ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసుకుని తన చెల్లిపై చర్చించుకునేవారని తెలిపింది. తోటి పీజీలు, సీనియర్లు అంతా ఒక్కటై తన చెల్లిని వేధించారని పేర్కొంది. విషయంపై హెచ్ఓడీ, ప్రిన్సిపాల్కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపింది. పోలీసుల విచారణ మధ్యలో ఎందుకు ఆపాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నిజా నిజాలు నిగ్గుతేలాలని ప్రీతి సోదరి పూజ డిమాండ్ చేసింది.

ప్రీతి తండ్రి నరేందర్ సైతం నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హెచ్ఓడీని సైతం సస్పెండ్ చేయాలని కోరుతున్నారు. సస్పెండ్ చేస్తేనే ప్రీతి ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. సైఫే తన కూతురికి ఇంజక్షన్ ఇచ్చి చంపేశాడని చెబుతున్నారు.

ఇక ప్రీతి మృతదేహాన్ని నేటి తెల్లవారుజామున ఆమె స్వగ్రామం జనగామ జిల్లా కొడగండ్ల మండలం..మొండ్రాయి గిర్నితండాకి తరలించారు. మరికాసేపట్లో ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రీతి మృతితో ఆమె స్వగ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి.

ఇంజక్షన్ తీసుకుని.. ఎంజీఎం లోని అనస్థీషియా విభాగంలో పని చేస్తున్న ప్రీతి తన సీనియర్ పీజీ విద్యార్థి ఎంఏ సైఫ్ వేధింపులు భరించలేక మత్తుకు సంబంధించిన ఒక ఇంజక్షన్ తీసుకోవడం ద్వారా ఈనెల 22న ఉదయం ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. అత్యవసర ఆపరేషన్ థియేటర్లో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను మొదట ఎంజీఎం ఆస్పత్రిలోనే అత్యవసర చికిత్స అందిం చారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అదే రోజు హైదరాబాద్లోని నిమ్స్కు తరలించారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందింది. నిమ్స్లో చేర్చినప్పటి నుంచి ప్రీతి ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. ప్రత్యే క బృందం ఆమె ప్రాణాలను కాపాడేందుకు విశ్వప్రయ త్నం చేశారు. ఆమె అవయవాలన్నీ దెబ్బతినడం వల్ల చికిత్సకు ఏ మాత్రం స్పందించలేకపోయాయి. ఆరోగ్యం అంత కంతకూ క్షీణిస్తూ వచ్చింది. శనివారం నుంచి ఆమె శరీరం రంగు మారుతూ వచ్చింది.

# భావితరాలకు చారిత్రక వారసత్వం అందించాలి

## -- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ ఫిబ్రవరి 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భావితరాలకు చారిత్రక వారసత్వం అందించాల్సిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు.భావితరాలకు చారిత్రక వారసత్వం అందించే పుస్తకం అమ్మకు అక్షర నైవేద్యం అని అన్నారు. మహాకాళీ మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్లు సోమవారం ఆర్.కృష్ణయ్య ను విద్యానగర్ లోని అయన నివాసంలో కలిసి అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ సాహితీ చరిత్రలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 526 మంది కవులు,కవయిత్రులు లాల్ దర్వాజా సింహవాహినీ శ్రీ మహాకాళి అమ్మవారిని కీర్తిస్తూ సమర్పించిన కవితల బోనం అమ్మకు అక్షర నైవేద్యం పుస్తకం భవిష్యత్ తరాలకు ఓకే మహా కావ్యం గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పుస్తకం కార్యరూపం దాల్చడానికి అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ గౌని మహేష్ గౌడ్ చిరస్మణీయుడు అన్నారు.

# ప్రీతి ఆత్మహత్యకు కారణమైన సైఫ్ను బహిరంగంగా ఉరి తీయాలి

## –బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన




ఖమ్మం, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు కారణమైన మహ్మద్ సైఫ్ ను బహిరంగంగా ఉరి తీయాలి. ప్రీతి మృతి వెనక చాలా అనుమానాలు ఉన్నాయని ఈ కేసును సి.బి.సిఐడికి అప్ప చెప్పి పారదర్శకంగా విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని, వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ కెఎంసీ ప్రిన్సిపాల్ హెచ్ఓడిలను వెంటనే సస్పెండ్ చేయాలని, ఇలాంటి సంఘటనలు మరల పునరుద్ధం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న దాడులకు ప్రత్యేకంగా కఠినమైన చట్టాలను తీసుకొచ్చి ఉన్నచట్టలను మరింత బలపరచాలని, బాధిత కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్లు బానోత్ బద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, పెరుగు వెంకటరమణ, ఆర్పీఐ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల ఇన్చార్జి నకరికంటి సంజీవరావు, ఐక్యవేదిక నాయకులు అడ్వకేట్ నజీమా, దాసరి శ్రీను, భూక్య ఉపేంద్ర, తిప్పర్తి రమ్య, చంద్ర శ్రీ, రాంబాబు నాయక్, శ్రీనివాస్ నాయక్, వీరన్న నాయక్, గుండెపోగు అఖిల్, రవీంద్ర చారి, రాము, జంగిపల్లి రవి, పింగళి రమ్య, సైదాబీ మంగమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందంగా కొనసాగిన అల్ఫోర్స్ ఫ్యాంటసీ




కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం గొప్ప నిలయం. సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా కొనసాగలని రాష్ట్ర మంత్రి గంగుల కమాలకర్ , రుద్ర రాజు చైర్మెన్ పురపాలక సంఘం కొత్తపల్లి, వారాల ఆనంద్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్స్, అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కరీంనగర్ శివారులోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్” లో ఫ్యాంటసీ’ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా వేదమంత్రోత్సరణల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్నిరకాలుగా అన్ని అంశాలలో పటిష్టంగా ఉండాలని , సమాజంలో జరుగుతున్నటువంటి మార్పులకు అనుగుణంగా వ్యవహ రించి ముందుకు కొనసాగాలని సూచి స్తూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే మేధాశక్తిని పెంచుకునే ప్రక్రియలో నిమగ్నమై ఇతరులతో పోటీపడి వారిలో ఉన్నటువంటి సద్గుణాలను నేర్చుకొని ఆదర్శవంతంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. పురాతన కాలంలో గురుకులాల ద్వారా విద్యార్థులకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా నైతిక విలువలను క్రమశిక్షణను నేర్పించి వారిని సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. పాఠశాలలో విషయాలతో పాటు సమాజంలో వ్యవహరించే తీరును కూడా ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని తెలుపుతూ ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గాలను తూ.చ. తప్పకుండా పాటించి లక్ష్యాల వైపు అడుగులు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రన్ని అన్ని రంగాలలో ముందంజలో నిలుపుతున్నారని ప్రత్యేకంగా విద్యరంగానికి నిధులు కేటాయిస్తూ అగ్రగామిగామి నిలుపుతున్నారని కొనియాడారు.

తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆసక్తికరమైన రంగంలో ప్రోత్సాహం అందించడంతో పాటు వారికి ఒత్తిడినుండి ఉపశమనం కల్పించడానికై పలు వినోద కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని తద్వారా వారియొక్క సర్వతోముఖాభివృద్ధికై పరోక్షంగా చేయూతనిచ్చిన వారవుతారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో విద్యనందిస్తూ సమాజానికి దిక్సూచిగా నిలవడం చాలా శుభపరిణామమని కొనియాడుతూ అధినేత డా? వి. నరేందర్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికై మరియు పెంపొందించడానికై వివిధ కార్యక్రమాలను నిర్వహించే తీరు చాలా ఆదర్శనీయమని చెప్పారు.రుద్ర రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని సూచిస్తూ ఎటువంటి వ్యసనాలకు గురి కాకుండా కేవలం విజయమే లక్ష్యంగా ముందుకు కొనసాగి వారిలో దాగి ఉన్న ప్రతిభను పోటీ పరీక్షలలో మరియు సమాజహిత కార్యక్రమాలలో ప్రదర్శించి ఘన విజయాలను నమోదు చేసి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చి అత్యుత్తమ లక్షణాలతో ఉత్తమంగా ఉండాలని చెప్పారు. ఉత్తమ విద్యనందిస్తున్న నరేందర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.వారాల ఆనంద్ నేడు మన భారతదేశానికి చెందిన సత్యానాదెళ్ల మరియు సుందర్ పిచాయ్ యావత్ ప్రపంచాన్ని వారి ప్రతిభ శాసిస్తున్నారని ఇది ఎంతో గర్వనీయమని చెప్పారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎటువంటి ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు వాతావరణాన్ని కల్పించాలని మరియు కావలసిన వనరులకు చాలా ఖర్చుపెట్టకుండా ఉండాలని చెప్పారు. నేడు తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకై ప్రణాళికలు రచించి తగిన విధంగా కొనసాగాలని మరియు వారి కోరికను అనుసరించి ప్రోత్సాహం అందించాలని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి మహాభారతం, రామాయణం ఇతిహాత నృత్యాలు, మహారాజ కాన్సెప్ట్ చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ఆలపించిన అ–ఆ: పాట ఆలోచింపజేసింది. విద్య సంవత్సరంలో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళితశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ




ఖమ్మం, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం స్థానిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులచే క్యాలెండర్ ని ఆవిష్కరించారు. అనంతరం దమళ్ళ సత్యం మాట్లాడుతూ...2012 నుంచి దళితశక్తి పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ ముందుకు పోతున్న దళితశక్తి పత్రికను జాతీయస్థాయిలో అత్యధిక సర్కులేషన్ కలిగి ప్రజలచే ఆమోదించబడిన పత్రిక ప్రతినెల మహానుభావుల జీవిత చరిత్రలను ఉన్నత విద్యావంతుల చరిత్రను విద్యార్థులకు కావలసిన సమాచారాన్ని నిరంతరం సామాజిక ఉద్యమాలు చరిత్రను తెలియజేస్తున్న దళితశక్తి పత్రికను ఆదరిస్తున్న జిల్లా ప్రజలకు అధికారులకు వ్యాపారస్తులకు అభినందనలు తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి దమళ్ళ సత్యం, వసతి గృహ విద్యార్థులు పాల్గొని ఆవిష్కరించడం జరిగింది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.